




ఒక్కరోజు... 729 గ్రామ సభలు

- ‘ఉపాధి’పై పంచాయతీల వారీ నిర్వహణ
- నాగులుప్పలపాడులో పాల్గొన్న డ్వామా పీడీ
- 39,677 జాబ్ కార్డులకు ఈకేవైసీ సవరణ
- కొత్తకార్డుల కోసం 9,534 దరఖాస్తులు



ఎన్‌జీ పాడులో మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

ఒంగోలు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా శనివారం ఉపాధి హామీ పథకం గ్రామసభలు విజయవంతంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కరోజే 729 పంచాయతీలలో వీటిని నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఆ శాఖ పర్యవేక్షణ అధికారి నుంచి క్షేత్రస్థాయిలోని ఫీల్డ్ అసిస్టెంట్ వరకు వందలాది మంది డ్వామా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇటీవల చేపట్టిన జాబ్ కార్డులకు ఈకేవైసీలో ఉన్న లోటుపాట్ల సవరణ, కొత్తవి మంజూరు ప్రధాన అంశాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సభలను ఏర్పాటు చేశారు. తదనుగుణంగా జిల్లాలోనూ నిర్వహించారు. డ్వామా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఆయా గ్రామ సభల్లో ఇటీవల నిర్వహించిన ఈకేవైసీ ప్రక్రియలో తొలగించిన జాబ్‌కార్డులలో సవరణల కోసం 39,677 దరఖాస్తులు సిబ్బందికి అందాయి. వాటిని అక్కడే పరిశీలించి మొబైల్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేశారు. మరో 9,534 దరఖాస్తులు కొత్త జాబ్‌కార్డుల కోసం అందాయి. వాటిని పరిశీలించి మంజూరు చేయనున్నట్లు డ్వామా అధికారులు తెలిపారు.

మిర్చి రైతుకు నష్టాల ఘాటు

- అతివృష్టితో తెగుళ్లు
- రంగు మారుతున్న కాయలు
- ఆందోళనలో సాగుదారులు

7



పంచాయతీ కార్యదర్శి చేతివాటం

గత వైసీపీ ప్రభుత్వంలో సామంతపూడి, జముకుల దిన్నె, త్రిపురసుందరీపురం, తూర్పుచౌటపాలెం తదితర పంచాయతీల్లో చేపల పాటల ద్వారా వచ్చిన సొమ్మును, ఆర్థిక సంఘం నిధులను యథేచ్ఛగా బొక్కేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో వైసీపీ నాయకులు ఒక పంచాయతీ కార్యదర్శిని నిధులు ఉన్న పంచాయతీలకు ఇన్‌చార్జ్‌గా నియమించి వాటిని డ్రా చేయించి స్వాహా చేయించారు. అనంతరం పంచుకున్నారు. గ్రామస్థులు లబోదిబోమన్నా ఫలితం లేకుండాపోయింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటారని భావించినప్పటికీ నాయకుల అండదండలతో బయట మండలాలకు బదిలీ చేయించుకొని ఆ ఉద్యోగి వెళ్లిపోయారు.

పంచాయతీలలో నిధుల దుర్వినియోగంపై విచారణలు అటకెక్కాయి. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులు గ్రామాల్లో ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు. విచ్చలవిడిగా ప్రజా సొమ్మును డ్రా చేసుకుని స్వాహా చేస్తూనే ఉన్నారు. ఐదేళ్ల క్రితం జరిగిన ఘటనలకు సంబంధించి కూడా అధికారులు నిగ్గుతేల్చకుండా నాన్చుతుండటంతో అవినీతి సర్పంచ్‌లు, అధికారులు మరింత బరితెగిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది విచారణాధికారులు బదిలీపై వెళ్లిపోయారు. కొత్తగా వచ్చిన వారు వాస్తవాలను తేల్చకుండా దాటవేత ధోరణి ప్రదర్శించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వదిలేశారంతే!

పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై అటకెక్కిన విచారణలు

- గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా దోపిడీ
- ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తున్న అధికారులు
- కోర్టుకెళ్లి ఉపశమనం పొందుతున్న అక్రమార్కులు

దర్శి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై విచారణలు అడుగు ముందుకు పడటం లేదు. విచారణాధికారులు ఉద్దేశపూర్వకంగా అక్రమాలను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. దర్శి నియోజకవర్గంలో అనేక పంచాయతీల్లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు అడ్డగోలుగా నిధులు దుర్వినియోగం చేశారు. అప్పటి వైసీపీ నాయకుల సహకారంతో పనులు చేయకుండా డ్రాచేసి పంచుకున్నారు. కొన్నిచోట్ల పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా సర్పంచ్‌లే నిధులు మింగేశారు. వీటిపై విచారణ చేస్తున్న అధికారులు తేల్చకుండా నాన్చుతున్నారు. దీన్ని ఆసరా చేసుకొన్న అవినీతి సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు తప్పులు బయటపడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో రికార్డుల్లో లెక్కలు మార్చి ఏమీ జరగనట్లు చూపుతున్నారు. కొంతమంది కోర్టులకు వెళ్లి ఉపశమనం పొందుతున్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విచారణ అడుగు ముందుకు పడటం లేదు.

విచారణాధికారుల ఉదాసీన వైఖరి

దర్శి మండలంలోని రాజంపల్లి, తూర్పువెంకటాపురం పంచాయతీల్లో నిధులు దుర్వినియోగమైనట్లు మూడేళ్ల క్రితమే ఆయా గ్రామాల ప్రజలు ఫిర్యాదులు చేయడంతో ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. రాజంపల్లి పంచాయతీలో రూ.28లక్షలు దుర్వినియోగమైనట్టు నిగ్గుతేల్చి చెక్ పవర్ రద్దు చేశారు. అతర్వాత ఉత్తర్వుల్లో ఉన్న లొసుగులను ఆధారం చేసుకొని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని వారే మళ్లీ కొనసాగుతున్నారు. తూర్పువెంకటాపురంలో రూ.25లక్షలు నిధులు దుర్వినియోగమయ్యాయని గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామస్థులు జిల్లా అధికారులకు ఫిర్యాదుచేయగా విచారణాధికారిని నియమించారు. ఆ పంచాయతీలో విచారణ చేసిన అప్పటి డీఎల్‌పీవో ఏమీ తేల్చకుండానే బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి అధికారుల సహకారంతో రికార్డులు క్రమబద్ధీకరించుకొని చక్కబెట్టుకున్నారు.



అవినీతి ఇలా..

- తాళ్లూరు మండలం విఠలాపురంలో రూ.58లక్షలు దుర్వినియోగమైనట్లు అధికారులు తేల్చారు. ఆ పంచాయతీలో పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వకుండా సర్పంచ్ నిధులు డ్రా చేసుకున్నారన్న విషయం బయటపడటంతో చెక్‌పవర్‌ను రద్దు చేశారు. సంబంధిత సర్పంచ్‌కు నోటీసులు ఇవ్వకుండా అధికారులు చెక్‌పవర్ రద్దు చేయడంతో కోర్టుకు వెళ్లి ఉపశమనం పొందారు. అధికారులు ఉద్దేశపూర్వకంగానే అలా వ్యవహరించి అక్రమార్కులకు సహకరించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.
- ముండ్లమూరు మండలంలోని సింగన్నపాలెం, పూరిమిట్ల పంచాయతీల్లో కూడా నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వచ్చాయి. అధికారులు ఇటీవల సింగన్నపాలెం సర్పంచ్ చెక్‌పవర్‌ను రద్దు చేశారు. పూరిమెట్ల సర్పంచ్ అక్రమంగా నిధులు డ్రా చేసినట్లు నిర్ధారించి ఆయన చెక్‌పవర్‌ను గత సోమవారం రద్దు చేశారు.
- దొనకొండ పంచాయతీలో అక్రమాలు జరిగినట్టు గ్రామస్థుడు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణాధికారులు రికార్డులు పరిశీలించి తీసుకెళ్లారే గాని నేటికీ విషయాన్ని తేల్చలేదు.
- కురిచేడు పంచాయతీలో నిధులు అక్కడ పనిచేస్తున్న ఉద్యోగి డ్రా చేసినట్టు ఫిర్యాదులు అందడంతో అక్కడ విచారణ జరుగుతోంది.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు పంచాయతీల్లో జరిగిన అక్రమాలు నిగ్గుతేల్చే విధంగా విచారణ చేయించాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మెప్మాలో మళ్లీ రచ్చ..!



- రుణాల పేరుతో మోసం చేసిన ఆర్పీని తొలగించాలి
- ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కేశవస్వామిపేటకు చెందిన పొదుపు సభ్యుల డిమాండ్

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని మెప్మా కార్యాలయంలో మరోసారి రచ్చ మొదలైంది. పొదుపు సభ్యులకు తెలియకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన ఓ ఆర్పీ వాటిని బ్యాంకులకు చెల్లించకపోవడంతో తమకు నోటీసులు వస్తున్నాయంటూ బాధితులు రోడ్డెక్కారు. కేశవస్వామిపేటలోని పద్నాలుగు గ్రూపులకు చెందిన యానాది సామాజికవర్గం మహిళలు తమకు న్యాయం చేయాలని కోరారు. ఒంగోలు మెప్మాలో పనిచేస్తున్న కొల్లాబత్తిన దివ్యశాంతిని తమ సంఘ బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. తమ గోడును వెల్లబోసుకున్నారు. ఆర్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న దివ్యశాంతి తమ పేర్లతో 14 బోగస్ పొదుపు సంఘాలను తయారు చేశారని తెలిపారు. ఒక్కో గ్రూపులో ఐదారుగురు పేర్లతో తమకు తెలియకుండా రుణాలు తీసుకున్నట్లు వారు వెల్లడించారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలో బ్యాంకుల నుంచి నోటీసులు అందేవరకు తమకు విషయం తెలియదన్నారు. దీనిపై అప్పట్లో పీడీ శ్రీహరిని కలిసి ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. పీడీ ముందు ప్రతినెలా బ్యాంకులకు తానే రుణం సొమ్ము చెల్లిస్తానని చెప్పి ఆర్పీ ఒప్పందం చేసుకున్నారని, నేటికీ ఎలాంటి చెల్లింపులు లేకపోవడంతో బ్యాంకు వాళ్లు ఇంకా తమ ఇళ్లకు వస్తున్నారని తెలిపారు. ఇదేవిషయమై అనేకసార్లు పీడీని కలిసి విన్నవించుకున్నప్పటికీ విచారణ చేస్తున్నామంటూ తమను మభ్యపెడుతూ వస్తున్నారని వారు వాపోయారు. ఎనిమిది నెలలు అయినా కనీస చర్యలు తీసుకోకుండా ఇప్పుడు ఆర్పీకి అనుకూలంగా మాట్లాడుతున్నారన్నారు. ఆర్పీ దివ్యశాంతిని తమ సమాఖ్య నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తమపేరుతో పొందిన రుణం మొత్తాన్ని బ్యాంకులకు ఆమె చేతనే కట్టించి తమను రుణవిముక్తులను చేయాలని వారు కోరారు. దీనిపై మిషన్ డైరెక్టర్, కలెక్టర్ విచారణ చేయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆధారాల్లేని ఆరోపణలు

- సోషల్ మీడియాలో ఓ వ్యక్తి అనుచిత పోస్టింగ్‌లు
- కేసు నమోదు చేయాలని డీఎస్పీకి ఫిర్యాదు చేసిన ఆర్పీలు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న రిసోర్స్‌పర్సన్స్ (ఆర్పీల)పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన మోతుకూరి రామ్‌చౌదరిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆర్పీల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు నగరంలోని ఆర్పీలు, మెప్మా ఉద్యోగులు శనివారం డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్



ఒంగోలు డీఎస్పీ రాయపాటిని కలిసి ఫిర్యాదు చేస్తున్న మెప్మా ఆర్పీలు

అధ్యక్షురాలు ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్పీలు నిరంతరం ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. అయితే ఒంగోలుకు చెందిన రామ్‌చౌదరి సోషల్ మీడియాలో తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవిధంగా అనుచిత పోస్టులు పెట్టడం మనోభావాలను దెబ్బతీశాయని ఆమె వాపోయారు. ఇష్టానుసారం పోస్టింగ్‌లు పెట్టడం వలన అనేక మందికి కుటుంబాల్లో గొడవలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో కూడా ఇలాంటి తరహా పోస్టింగ్‌ల ద్వారా ఓ ఆర్పీ.. భర్త చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్నదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు. ఇదేవిషయమై ఆర్పీలు డ్వామా పీడీ పి.శ్రీహరికి కూడా ఫిర్యాదు చేశారు. అంతకుముందు మెప్మా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.రాహేలమ్మ, జె.నయోమి, డి.దేవయాని, కార్యాలయ సిబ్బంది ఫణికుమారి, సీఎంఎం సంతోష్, బ్యాంక్ లింకేజ్ స్పెషలిస్ట్ రాణి, సీవోలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పశ్చిమంపై పాలకుల నిర్లక్ష్యం

- మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలి
- వెలిగొండను త్వరగా పూర్తి చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



మార్కాపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రకాశంపై దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు జాతి సంపదలైన ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తూ కార్పొరేట్ల సేవలో తరిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. వెలిగొండను వేగవంతంగా పూర్తి చేయాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేవీ కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు అందె నాసరయ్య, ఎస్కే ఖాసిం పాల్గొన్నారు.



కంప్యూటర్ పరీక్షను పర్యవేక్షిస్తున్న డీటీసీ సుశీల

దివ్యాంగులకు ఎల్ఎల్ఆర్ మేళా

- 57 మంది కంప్యూటర్ పరీక్షలో ఉత్తీర్ణత

ఒంగోలు క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులకు డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ప్రకాశం భవన్‌లో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి 57మంది దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకున్నారు. శనివారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో వారికి ఎల్ఎల్ఆర్ (లైట్ లెర్నర్) కంప్యూటర్ పరీక్ష నిర్వహించారు. రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల, దివ్యాంగుల శాఖ ఏడీ సువార్త పర్యవేక్షించారు. పరీక్షకు హాజరైన 57మంది ఉత్తీర్ణత సాధించారు. కార్యక్రమంలో ఏఎంవీఐలు ధర్మేంద్ర, జయప్రకాష్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

- వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం
- మంత్రి డాక్టర్ శ్రీబాలవీరాంజనేయస్వామి

7

అట్టహాసంగా కోర్టు భవనాల ప్రారంభం

మార్కాపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం కోర్టు ప్రాంగణంలో రూ.5.20కోట్లతో నిర్మించిన 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల భవన సముదాయాన్ని శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు, జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి, కలెక్టర్ పి.రాజాబాబు మార్కాపురంలో హాజరయ్యారు. పలు విభాగాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని ఈ ప్రాంత ప్రజల్లో డిమాండ్ ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా అయితే మార్కాపురంలో అవసరమైన అన్ని రకాల కోర్టు భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మరో ముఖ్య

హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు

అతిథి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయ సేవలందించడానికి కోర్టు భవనాలు చాలా అవసరమన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు మాట్లాడుతూ కోర్టు ప్రాంగణాల్లో అదనపు భవనాలు నిర్మించడం వలన కేసులు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రజల భూములకు సంబంధించిన సమస్యలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మార్కాపురంలో అదనపు కోర్టు భవనాలు నిర్మించడం వలన కేసులు సులభతరంగా పరిష్కరించడానికి వీలవుతుందన్నారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి, అదనపు జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజా వెంకటాద్రి, మార్కాపురం 6వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎం.శుభవాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ అలీజహీర్, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన న్యాయాధికారులు, న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటేశ్వర్లు



ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడు

యువతి ఆత్మహత్యాయత్నం ● కేసు నమోదు చేసిన పోలీసులు

ఒంగోలు క్రైం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోకుండా యువకుడు మోసం చేయడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో బాధితురాలిని ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొండపి మండలానికి చెందిన ఓ యువతి ఒంగోలు నగరం అరవై అడుగులరోడ్డులోని ఓ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తుంది. అలాగే కొండపి మండలం కళ్ళగుంటకు చెందిన సాయి అనే యువకుడు అదే ఆసుపత్రిలో క్యాజువాలిటీలో పని చేస్తున్నాడు. వీరు ఇరువురు కొద్ది నెలలుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోవాలని భావించారు. అయితే ఇటీవల సాయి ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఇదే విషయం ఈనెల 20న ఆమె సాయి ఉంటున్న గదికి వెళ్ళి అతడిని పెళ్లి చేసుకోవాలని అడిగగా నిరాకరించాడు. అనంతరం సదరు యువతి అదేరోజు రాత్రి ఆహారంలో ఎలుకల మందు కలుపుకుని తినింది. ఈ విషయం తన బంధువులకు చెప్పడంతో వెంటనే ఆమెను ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలి ఫిర్యాదు మేరకు శనివారం ఒంగోలు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్రీహోల్డ్‌పై నిషేధాన్ని కొనసాగించాలి

కొండపి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు పేదలకు పంచిన భూములను ఫ్రీహోల్డ్ నిషేధం నుంచి తొలగించాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. శనివారం పెరిదేపిలోని ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో సంఘం మండల సమావేశం మల్లెల సంపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ ఫ్రీహోల్డ్ కల్పించడం అంటే పేదల చేతుల్లోని భూములను ప్రైవేటు వారికి, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమేనన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ చేయించి పేదలకు భూములను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్, మండల కార్యదర్శి పారాబత్తిన శ్రీనివాసరావు, సభ్యులు దావీదు, గడ్డం గోపి, ఆదాం, రవికుమార్, సురేష్, ఎం.సరిత పాల్గొన్నారు.

శ్రీగిరిలో టీటీడీ డైరీలు, క్యాలెండర్లు

ఒంగోలు కల్చరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లు స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు అందుబాటులో ఉంచినట్లు దేవస్థాన ధర్మకర్తల మండలి



డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఝాన్సీరాణి

చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి తెలిపారు. ఈమేరకు శనివారం డైరీలు, క్యాలెండర్ల విక్రయశాలను దేవస్థాన ధర్మకర్తలు, అర్చకులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్‌కు రిమాండ్

మద్దిపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడికి జిల్లా కోర్టు రిమాండ్ విధించినట్లు మద్దిపాడు ఎస్ఐ వెంకటసూర్య తెలిపారు. బూరేపల్లి పునరావాసకాలనీలో నివాసం ఉండే రావిపాటి వెంకటరత్నం మెడలోని బంగారుగొలుసును అదేగ్రామానికి చెందిన అచ్చి వినోద్ లాక్కొని పరారయ్యాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి శనివారం ఉదయం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. దీంతో కోర్టు అతడికి 14 రోజుల రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి మూడు సవర్ల బంగారు గొలుసుతో పాటు ద్విచక్ర వాహనాన్ని కూడా సీజ్ చేసినట్లు ఆయన చెప్పారు.

ఏపీఎన్జీవో మహిళా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



ఎన్నికైన కమిటీ నాయకులు

ఒంగోలు(రూరల్), నవంబరు22(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ఏపీఎన్జీవో భవన్‌లో శనివారం నగర ఏపీఎన్జీవో మహిళా యూనిట్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఒంగోలు నగర మహిళా చైర్‌పర్సన్‌గా ఎస్.జ్యోతి, కో చైర్‌పర్సన్‌గా వై.సంతోషి, వైస్‌చైర్మన్లుగా జి.దీప్తి, ఎం.మల్లిక, సీహెచ్‌మస్తాన్‌బి, ఆర్.సునీత, పి.కవిత, కన్వీనర్‌గా జి.సుప్రియ, కో కన్వీనర్లుగా ఐ.అరుణ, షమ్మి, జాయింట్ కన్వీనర్లుగా ఎం.సుజాత, కె.లావణ్య, కె.భూషమ్మ, ఆర్గనైజింగ్ కన్వీనర్‌గా డి.దేవమ్మ, కల్చర్ కన్వీనర్‌గా జె.కిరణ్మయి, స్పోర్ట్స్ కన్వీనర్‌గా డి.ఆశాలత, క్యాషియర్‌గా ఎస్.స్వర్ణలత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని యూనియన్ నాయకులు సత్కరించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఒంగోలు(రూరల్), నవంబరు22(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ.కొండారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని ఎల్‌బీజీభవన్‌లో జరిగిన ఐద్వా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు తమ హక్కులను పోరాడి సాధించుకోవాలన్నారు. పురుషులతో సమానంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల, ఆదిలక్ష్మి, కె.లక్ష్మీప్రసన్న, ఎస్‌కే.నాగూర్, టీకే.ధనలక్ష్మి, బి.పద్మ, కె.రాజేశ్వరి, పి.రత్నం పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తి పెరిగితే కష్టాలు తప్పవు

మద్దిపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తి పెరిగితే రైతులకు కష్టాలు తప్పవని వెల్లంపల్లి వేలంకేంద్రం కార్యనిర్వహణ అధికారి కోవి రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక వేలంకేంద్రంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో



మాట్లాడుతున్న రామకృష్ణ

ఆయన మాట్లాడారు. చైనా, బ్రెజిల్ దేశాల్లో పొగాకు ఉత్పత్తి బాగా పెరిగిందని, రైతులు బోర్డు అనుమతి మేరకే పంట పండించాలన్నారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందకుండా పొగాకు సాగు చేయకూడదని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అబ్బూరి శేషగిరిరావు, మండవ గోవిందరాజులు, మండవ శ్రీరామమూర్తి, నారిపెద్ది వరహాలచౌదరి, బోయపాటి సురేంద్ర, బోయపాటి వెంకయయ, రావి ఉమామహేశ్వరరావు, హర్ష, ఐటీసీ, జీపీఐ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

● డీఈవో కిరణ్‌కుమార్

ఒంగోలు(విద్య), నవంబరు22(ఆంధ్ర జ్యోతి): స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలని



మాట్లాడుతున్న డీఈవో కిరణ్‌కుమార్

డీఈవో ఎ.కిరణ్‌కుమార్ కోరారు. శనివారం ఒంగోలులోని డీఆర్‌ఆర్ మునిసిపల్ హై స్కూలులో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి టీచర్ తమ హ్యాండ్‌బుక్‌తో సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు. అయి తే ఈ సమావేశానికి హ్యాండ్‌బుక్ తీసుకురాని వారిపై డీఈవో అసహనం వ్యక్తం చేశారు. ఎస్ఏ-1 పరీక్షలలో విద్యార్థులు సాధించిన మార్కులు ఆధారంగా వారిని ఏ,బీసీ, గ్రేడ్‌లుగా విభజించి ఆ వివరాలతో కాంప్లెక్స్ మీటింగ్‌లకు హాజరుకావాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో టి.కిషోర్‌బాబు, పీవీఆర్ బాలుర హైస్కూల్ హెచ్‌ఎం ఎం.రాధిక పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

సంతనూతలపాడు: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. సంతనూతలపాడులోని జడ్పీహైస్కూలులో శనివారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ శిక్షణను ఆయన పరిశీలించారు. డిసెంబరు 5న జరిగే పేరెంట్స్ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేటట్లు చూడాలని చెప్పారు. ఎంఈవో వెంకారెడ్డి, హెచ్‌ఎం ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేతో భూసమస్యలు పరిష్కారం

● మంత్రి స్వామి



గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి స్వామి, పక్కన చైర్మన్‌లు సత్య, విజయ్‌కుమార్

సింగరాయకొండ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్వామిత్వ సర్వేతో గ్రామాల్లోని భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని మూలగుంటపాడులో శనివారం ఏర్పాటు చేసిన స్వామిత్వ గ్రామసభలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్‌కుమార్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామిత్వ కార్యక్రమంలో గ్రామాల్లో భూములను రీసర్వే చేసి సమస్యలను తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీని అమలులో రాష్ట్రంలో జిల్లా నాల్గోస్థానంలో ఉన్నదన్న ఆయన.. జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. మండలంలో ఇప్పటి వరకూ ఐదు గ్రామాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నెరవేర్చిన హామీలను ఒక్కొక్కటిగా వివరించారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి హక్కులను స్పష్టం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మూలగుంటపాడులోని సర్వే నంబరు 108లో నెలకొన్న సమస్యలకు స్వామిత్వ రీసర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ అధునాత టెక్నాలజీ ఆధారంగా స్థిరాస్తులను వాటి హక్కుదారులతో ప్రభుత్వం రీసర్వేతో మ్యాపింగ్ చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధి మెరుగే లక్ష్యం

● ఎమ్మెల్యే విజయ్‌కుమార్



ప్రాజెక్టులోకి చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మల్లవరం వద్ద గల గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో ఆయన చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మత్స్యకారుల సహకార సంఘాలకు చేపపిల్లలు సరఫరా చేసిందన్నారు. వారికి వలలతోపాడు మోపెడ్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. పొగాకు సమాఖ్య రాష్ట్ర చైర్మన్ మండవ జయంత్‌బాబు మాట్లాడుతూ మత్స్యకారులు అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ మత్స్యకారులకు లైసెన్సులు అందించిన ఘనత ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, ఎంపీడీవో జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ గోపీనాథ్, దుగ్గినేని నరసింహారావు, పోతినేని శ్రీనివాసరావు, రావిపాటి శ్రీనివాసరావు, దేవబత్తిన ప్రసాద్‌రావు, చింతల శ్రీనివాసరావు, మార్నేని కృష్ణారావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్నేని రాఘవరావు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

బండ్లమూడి బాధితులకు అండగా ఎమ్మార్పీఎస్

నిందితులను అరెస్టు చేయకపోతే ఉద్యమం

జాతీయ అధ్యక్షుడు నాగరాజు వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు నాగరాజు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): చీమకుర్తి మండలం బండ్లమూడి బాధితులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలు విచ్చేసిన ఆయన స్థానిక అంబేడ్కర్‌భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బండ్లమూడి మాదిగలపై అచారక దాడి చేసిన వారిని ఈనెల 25వ తేదీలోపు అరెస్టు చేయకపోతే రాజ్యాంగ దినోత్సవం రోజున ప్రజాస్వామ్య ఉద్యమాలతో జిల్లాను అట్టుడికిస్తామని హెచ్చరించారు. మాదిగలకు వ్యతిరేకంగా కేసులను తప్పుదోవపట్టిస్తున్న ప్రభుత్వ పెద్దలు, పోలీసు, జిల్లా అధికారులను ఎండగట్టి బాధితులకు అండగా నిలవాల్సిన వైసీపీ పెద్దలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. పంట నష్టపోయి, దాడులకు గురైన దళితులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాట్లాడుతూ దాడి జరిగి 19 రోజులైనా ఇంతవరకు నిందితులను అరెస్టుచేయకపోవడంలో ఆంతర్యమేమిటన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు నిందితులకు అండగా నిలుస్తూ దళితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేయకపోతే ఈనెల 26న వేలాదిమందితో చలో ఒంగోలు నిర్వహించడంతోపాటు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు గుంటూరు ప్రభుదాస్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు టి.ఆనంద్, క్రిష్టాఫర్, తిరువీధి బాబు, కోటయ్య, కాంతారావు, సాల్మన్, బాధితులు ఏసుదాసు, జాషువా పాల్గొన్నారు.

ఈకేవైసీ నమోదులో అభ్యంతరాలు తెలపాలి

● పీడీ జోసఫ్‌కుమార్

నాగులుప్పలపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలు ఈకైవైసీ నమోదులో అభ్యంతరాలు ఉంటే తెలపాలని డ్వామా పీడీ జి.జోసఫ్‌కుమార్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పనులను గుర్తించేందుకు మండల పరిధిలోని పలు చోట్ల శనివారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులుప్పలపాడులో జరిగిన గ్రామసభకు హాజరైన పీడీ జోసఫ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వలసలను నివారించి గ్రామాల్లోనే ఉపాధి హామీ ద్వారా పనులను కలిస్తుందని చెప్పారు. అర్హత ఉండి జాబ్ కార్డు లేని వారు వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇటీవల ఉపాధి కూలీలకు ఈకేవీసీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. గ్రామసభల ద్వారా ఈకేవైసీ నమోదులో వివిధ కారణాలతో తొలగించిన జాబ్‌కార్డులు, వేతనదారుల వివరాలను గ్రామసభల ద్వారా తెలియజేస్తారని చెప్పారు. ఆయా వివరాలను పరిశీలించుకుని అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని పీడీ కోరారు. ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కాగా గ్రామంలో పనుల గుర్తింపు కోసం రూపొందించిన సోషల్‌మ్యాప్‌ను పరిశీలించి సిబ్బంది పలు సూచనలు చేశారు. గ్రామస్థాయిలో ప్రయోజనకరమైన పనులను గుర్తించాలని సిబ్బందిని ఆదే శించారు. కార్యక్రమంలో ఏపీడీ సుబ్బారావు, ఎంపీడీవో రవికుమార్, ఏపీవో రవిబాబు, ఏపీఎం నరేంద్రకుమార్, టీడీపీ నాయకులు మారెళ్ల వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

మద్దిపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు గృహనిర్మాణ అనుమతులు, నివేశన స్థలాలు, కొత్తరేషన్ కార్డులు, కొత్తపెన్షన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి 30 అర్జీలు రాగా సంబంధిత అధికారులతో చర్చించి వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొగాకు సమాఖ్య రాష్ట్ర చైర్మన్ మండవ జయంత్‌బాబు, రెబ్బవరపు ప్రభాకర్, మండవ గోపీనాథ్, మందపల్లి శ్రీనివాసరావు, ముచ్చు సుబ్బారావు, గడ్డం రవి, బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎన్

ఆపరేషన్ కగార్‌ను వెంటనే విరమించుకోవాలి

ఒంగోలు(రూరల్), నవంబరు22 (ఆంధ్రజ్యోతి): దండకారణ్యంలో కేంద్ర బలగాలు, పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యవర్గాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను, మావోయిస్టులను అంతమొందించడం దారుణంగా ఉందన్నారు. దండకారణ్యంలోని ఖనిజ సంపదను దోచుకోవడానికి ఇలాంటి చర్యలకు పాల్పడటం తగదని చెప్పారు. దేశంలో నక్సలైట్లను ఏరిపారేస్తామని కేంద్ర హోంమంత్రి ప్రకటించటం దుర్మార్గంగా ఉందని చెప్పారు. మావోయిస్టుల పేరుతో విజయవాడలో అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ మాబు, శ్రీరామ శ్రీనివాసరావు, చావలి సుధాకర్, సీఎస్.సాగర్, వీరాంజనేయులు, బీమవరపు సుబ్బారావు, వెంకటేష్, ధరణికోట లక్ష్మీనారాయణ, పేరం సత్యం, నాయుడు రాజశేఖర్, ఆర్.మోహన్, ఎస్‌కే.బేగ్, జాలన్న, కొంగర నరసింహం తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

బాలల సంరక్షణపై అవగాహన

నాగులుప్పలపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరు జడ్పీ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు స్త్రీశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, చట్టాలపై అవగాహన కార్యక్రమం హెచ్‌ఎం కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది. శిశుసంక్షేమ శాఖన్యాయపరిరక్షణ అధికారి బి.రత్నప్రసాద్ సెల్‌ఫోన్‌లు వాడటం ద్వారా కలిగే నష్టాలు, బాల్యవివాహాల అనర్థాలు, గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్, 1098 టోల్‌ఫ్రీ నంబరుపై అవగాహన కల్పించారు. స్త్రీశిశుసం క్షేమ శాఖ జిల్లా అధికారి సువర్ణ, సూపర్‌వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రత్నప్రసాద్

లేబర్ కోడ్ ఉత్తర్వులను విరమించుకోవాలి

● కార్మిక సంఘాల డిమాండ్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి):కేంద్రప్రభుత్వం నోటిపై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. శనివారం ఒంగోలులోని బైపాస్ సెంటర్‌లో ఈ మేరకు లేబర్ కోడ్ ఉత్తర్వులను దహనం చేసి నిరసన తెలిపారు. యూనియన్ కార్యదర్శి ఎస్‌డీ.హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు, కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల వ్యతిరేకతను పరిగణలోకి తీసుకోకుండా ఉత్తర్వులను అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికశాఖ అధికారుల జోక్యం లేకపోవడం వంటివాటితో కార్మికులు నష్టపోతారన్నారు. కార్యక్రమంలో కె.తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, సీహెచ్.రామారావు పాల్గొన్నారు.

పేర్నమిట్టలో..

సంతనూతలపాడు: కేంద్రం ప్రభుత్వం లేబర్‌కోడ్‌లను అమలు చేసేందుకు సిద్ధమవడాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సుబ్బారావు ఖండించారు. పేర్నమిట్టలో శనివారం ఆయన మాట్లాడారు. లేబర్‌కో డ్‌లను రద్దుచేయాలని, లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం లేబర్‌కోడ్ కాపీలను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

మద్దిపాడులో నిరసన

మద్దిపాడు: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మద్దిపాడులో శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘ మండల అధ్యక్షురాలు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం లేబర్ కోడ్స్ ఉత్తర్వుల కాగితాలను దహనం చేశారు. కార్యక్రమంలో కనపర్తి సుబ్బారావు, కాసిం, కాకుమాను సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, సాయి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడూ విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చు : ఎస్ఈ

ఒంగోలు క్రైం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులు ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ కరెంటు బిల్లులు చెల్లించేందుకు జిల్లాలోని అన్ని కౌంటర్లు తెరిచి ఉంటాయని ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బిల్లులు చెల్లించాలన్నారు. అలాగే అదేవిధంగా ఫోన్‌పే, డిపార్ట్‌మెంట్ యాప్ ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు.

టీడీపీ అనుబంధ సంఘాల ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

చీమకుర్తి, నవంబరు22(ఆంధ్రజ్యోతి) : టీడీపీ పట్టణ అనుబంధ సంఘాల బాధ్యుల ప్రమాణస్వీకారోత్సవం శనివారం చీమకుర్తిలో ఘనంగా జరిగింది. పార్టీ పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు హాజరయ్యారు. చీమకుర్తి పట్టణ క్లస్టర్, యూనిట్, బూత్, వార్డు అనుబంధ సంఘాలైన తెలుగుయువత తదితర విభాగాల బాధ్యులు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. పార్టీ అభివృద్ధికి తాము కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, అవనిగడ్డ శేషయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ల గంగాధరరావు, గొల్లపూడి సుబ్బారావు, జానీ, రావిపాటి శ్రీనివాసరావు, శిద్దా సుధాకర్, గొల్లపూడి కోటేశ్వరరావు, పాపిరెడ్డి, గంగుల శివ పార్వతి, రఫి, కట్టా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

26న ఒంగోలులో నిరసన ప్రదర్శన

నాగులుప్పలపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంయుక్త కిసాన్‌మోర్చా, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈ నెల 26న ఒంగోలులో చేపట్టనున్న నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్‌మోర్చా నాయకుడు చుండూరు రంగారావు కోరారు. శనివారం ఉప్పుగుండూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు టి.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, మాదాసు నాగేశ్వరరావు, కాకాని సుబ్బారావు, యు.వెంకటేశ్వర్లు, జాగర్లమూడి సాయిప్రసాద్, నలతోటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కవి 'నెమ్మాని'కి సన్మానం

ఒంగోలు కల్చరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఒంగోలుకు చెందిన కవి నెమ్మాని సీతారామమూర్తిని పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత సాంస్కృతిక



జ్ఞాపికను అందుకుంటున్న సీతారామమూర్తి

సమితి, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో ఆయన పాల్గొని తాను రచించిన అమరావతి గీతాన్ని పాడి వినిపించారు. రాజధాని నగరం రూపుదిద్దుకుంటున్న విధానం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, అమరావతి ప్రాంత ప్రాచీన చరిత్ర వైభవాలను ఆయన తన గీతంలో ఇనుమడింపజేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ, శ్రీరామకవచం సాగర్, జీవీ.పూర్ణచంద్, బిక్కి కృష్ణ తదితరులు సీతారామమూర్తిని జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : డీపీవో

మద్దిపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఇనమనమెళ్లూరులో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో మౌలికవసతులు కల్పిస్తున్నామని, తాగునీటి సమస్యకు అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు. పక్కాగృహాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డులపై ప్రజలతో చర్చించారు. ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి మాట్లాడుతూ ఇనమనమెళ్లూరులో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏడుకొండలు, డిప్యూటీ ఎంపీడీవో రఘుబాబు, గ్రామకార్యదర్శి, ఏపీఎం ధనుంజయ వర్మ, టీడీపీ నాయకులు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం ప్రారంభం

సంతనూతలపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పేర్నమిట్ట గ్రామంలో శనివారం బొడ్డురాయి, దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం నుంచి బుధవారం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలతో బొడ్డురాయి, ఇతర దేవతామూర్తుల విగ్రహాలను వేదపండితుల ఆధ్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. బుధవారం విగ్రహాల ప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారు పేర్కొన్నారు.



పూజలు చేస్తున్న అర్చకులు







బీఈడీ ఫలితాలు విడుదల చేస్తున్న అధికారులు

బీఈడీలో ఏకేయూకు ఉత్తమ ఫలితాలు

ఒంగోలు(విద్య),నవంబరు22(ఆంధ్రజ్యోతి): ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఈడీ రెండవసెమిష్టర్ పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డీఆర్ మూర్తి శనివారం విడుదల చేశారు. యూనివర్శిటీ పరిధిలోని బీఈడీ కళాశాలలో మొత్తం 11,345 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 10,646 మంది పాసై 93.88 శాతం ఉత్తీర్ణత సాధించారు. యూనివర్శిటి స్థాయిలో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను ఈసీ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు, సీఈ సోమ శేఖర్, డీన్ రాజమోహనరావు, పరీక్షల కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసులు విద్యార్థులను అభినందించారు.



కల్యాణంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవుడు

కమనీయం చెన్నకేశవుని శాంతి కల్యాణం

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంలోని రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి శాంతి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనార్యుల ఆధ్వర్యంలో అర్చకులు రంగాచార్యులు, సాయికుమారాచార్యులు చెన్నకేశవ స్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్ల మూల విరాట్‌లకు అభిషేకాలు, అలంకరణ, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయం మధ్యరంగ మండపంలో నిత్య పూజలందుకునే శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవరులను కల్యాణ వేదికపై వేంచేపు చేశారు. శోభాయామనంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టాలు నిర్వహించారు. రాయల సీమ జిల్లా నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

మిర్చి రైతుకు నష్టాల ఘాటు

పశ్చిమ ప్రకాశంలో మిర్చి రైతులు ప్రతి ఏడాది అతివృష్టి లేదా అనావృష్టితో కుదేలవుతున్నారు. ఈ ఏడాది వరుస తుఫాన్‌లతో కురిసిన భారీ వర్షాలకు వేలాది ఎకరాల్లో వేసిన మిర్చి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. పూర్తిగా దిగుబడి తగ్గడమేగాక తెగుళ్లు వెంటాడాయి.

- అతివృష్టితో తెగుళ్లు
- ఎర్రగా మారుతున్న కాయలు
- ఆందోళనలో సాగుదారులు

కంభం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి ఒడిదొడుకులను ఎదుర్కొని పంటలను సాగు చేస్తున్నా అతివృష్టితో దిగుబడి కోల్పోయామని, మిర్చి పంట పిందె దశలోనే పండు వారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిరపలో పసుసు పచ్చ పురుగు, లద్దె పురుగు, మిరప పూతకు తామరాకు పురుగు సోకిందంటున్నారు. ముఖ్యంగా చెట్ల ఆకులు జెమినీ వైరస్ సోకి మొక్క పెరుగుదల ఆగిపోయిందన్నారు. ఈ ఏడాది మొదట కురిసిన వర్షానికి పంట దిగుబడి బాగా వచ్చి చేసిన అప్పులు తీరుతాయి అనుకున్నం.. ఇప్పటికే ఎకరాకు రూ.60వేల నుంచి రూ.70వేల వరకు ఖర్చు చేసినాం అని రైతులు తెలిపారు.



తెగుళ్లతో దెబ్బతిన్న పంట

రెండుఎకరాలలో మిర్చి పంట సాగు చేశాను. భారీ వర్షాల కారణంగా పంట ఉరకెత్తి దిగుబడి లేదు. తెగుళ్ల సోకి పంట ఎదుగుదల ఆగిపోయింది. రెండు ఎకరాలకు ఇప్పటికే లక్షకు పైగా ఖర్చు చేశాను. ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- సుబ్బరాయుడు రైతు, కంభం

అధిక వర్షాలతో నష్టాలు

కంభం సబ్ డివిజన్‌లోని కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాలలో సూరేపల్లి, కందులాపురం, జంగంగుంట్ల, లింగోజిపల్లి, తురిమెళ్ళ, ఎర్రపాలెం, లింగాపురం, నాగులవరం, మావుటూరు, రంగాపురం, యాచవరం, చీమలేటిపల్లి, కొత్తూరు, అక్కపల్లి, కొత్తపేట, బసినేపల్లి, గలిజెరుగుళ్ళ, తదితర ప్రాంతాల్లో మిర్చి పంట అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. కంభం మండలంలో 540 హెక్టార్లు, అర్ధవీడు మండలంలో 2,600హెక్టార్లు, బేస్తవారిపేట మండలంలో 2వేల హెక్టార్లలో మిర్చి సాగు చేశారు. గత ఏడాది అంతంతమాత్రంగా వచ్చిన పంటకు ధరలు లేక తెగుళ్లతో నష్టపోయామని రైతులు తెలిపారు. అధిక వర్షాలతో మిర్చి పంట ఉరకెత్తడంతో చెట్లు ఎండిపోవడంతో పాటు పిందె దశలో కాయలు పండువారడంతో తినేవారు ఉండరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంట (ఇన్‌సెట్లో) తెగుళ్లతో ఆకులు రాలి పిండి దశలోనే పండుగా మారిన కాయలు

కౌలు రైతుల స్థితి దారుణం

కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అధిక వర్షాలతో పంట తెగుళ్ల బారిన పడి అల్లాడుతున్నారు. మిర్చి సాగు చేసి నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

మాక్ అసెంబ్లీకి రమ్య ఎంపిక



గిద్దలూరు టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో జరిగిన డిబేట్, వ్యాసరచన, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వం నిర్వహించే మాక్ అసెంబ్లీకి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.రమ్య ఎంపికైంది. ఈ సందర్భంగా రమ్యను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి పోలా నాగభూషన్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మోడి బాలూనాయక్, బీజేపీ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఎల్.సగీర్, నూర్‌అబ్దుల్, శోభన్‌బాబు, శివప్రసాద్ పాల్గొన్నారు.

నేడు తిమ్మసముద్రంలో గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి

- ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే బీఎన్

నాగులుప్పలపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఆదివారం సంస్కృతీ భాషా పోషకుడు, మహనీయుడు గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టు ఆవరణలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగాముందుగా గోరంట్ల పెద వీరయ్య వ్యవస్థాపక ధర్మకర్తతో పూజా కార్యక్రమం అనంతరం 1972 - 2022 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. అనంతరం చాయాచిత్ర ప్రదర్శన, మంగళ వాయిద్యాలు, కోలాటం, డీజేలతో ఊరేగింపు జరుగుతుందని చెప్పారు. చివరిగా మెగా డీఎస్సీ -2025లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు గురువులతో సత్కారం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, హిందూ పరిరక్షణ ట్రస్టు చైర్మన్, ఐఏఎస్ దాసరి శ్రీనివాసరావు హాజరవనున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్ (కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్ (కిలో)	232.00

VEHICLE FOR SALE

VEHICLE NO	VEHICLE DESCRIPTION	YEAR
AP07DJ-3545	SWIFT VDI DIESEL 5 SEATER	2017
AP39KK-2802	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2014
AP27BD-1262	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2015
AP39UP-3651	MAHINDRA ZOR GRAND PU EV	2023
AP39UH-0161	MAHINDRA ALFA PLUS BS6	2022
AP27TW-8365	AL DOST	2014
AP39UR-3963	MAHINDRA 275 DI XP PLUS	2022
AP31TF-5899	AL 3718 IL FBT	2016
AP39MP-9455	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2016
AP27BW-3418	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2018

AUCTION DATE : 24-11-2025
SHRIRAM AUTO MALL INDIA LIMITED
Doddavarappadu(V&PO), Maddipadu(M), ONGOLE, Prakasam(DT),
99498 29182, 95737 11099, 9951978666, 9959429555

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు

పెద్దదోర్నాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్యామ్ ప్రసన్నతాంజలి శనివారం తెలిపారు. ఈనెల 21వ తేదీన ఒంగోలు లోని నవోదయ బాయ్స్ స్కూల్ గేమ్స్ ఫెరడేషన్ ఆధ్వర్యంలో అండర్-17 విభాగంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఎస్.దావణ్య 200మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం, 100మీటర్ల హాడిల్స్‌లో ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో రాణించింది. మౌర్య చంద్ర సిద్ధార్థ హైజంప్‌లో ద్వితీయ స్థానం కైవశం చేసుకున్నాడు. దీంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా గిరిజన గురుకుల బాలురు పాఠశాలకు చెందిన జే ధన్‌రాజ్ నాయక్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానంలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ ఎస్.వెంటన్న తెలిపారు. ఈ నెల 23, 24, 25వ తేదీల్లో పల్నాడు జిల్లా వినుకొండ లయోలాహైస్కూల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అక్కడ కూడా రాణించాలని ఆకాంక్షించారు.విజయం సాధించిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పీ రామానాయక్, హెచ్ రామానాయక్, తులసీనాయక్‌ను హెచ్‌ఎంతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది వీ నాగమూర్తి, వీ జయమాణిక్యం, అనసూయాదేవి, రహమత్, వెంకటశివ, బాలగురవయ్య అభినందించారు.

కబడ్డీకి ఇద్దరు విద్యార్థులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో ఆంజనేయులు

ఎర్రగొండపాలెం : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఎంఈవో పి ఆంజనేయులు, హెచ్‌ఎం కాశిం, ఉపాధ్యాయులు అభినందించారు. అండర్ 17కి 10 వతరగతి విద్యార్థి అనిల్, 9 వతరగతి విద్యార్థి ఎం నేమస్‌ఖాన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవో తెలిపారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

- వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం
- మంత్రి డాక్టర్ శ్రీబాలవీరాంజనేయస్వామి

కొండపి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. స్థానిక సాయి సీతారామ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన మహిళల మెగా రుణ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ సత్యతో కలిసి యూనిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని, రుణాలు అందిస్తున్నదన్నారు. ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నదని చెప్పారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ దీపం, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సబ్సిడీతో ఈ-ఆటోలు ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నారాయణ, ఏపీడీ నీలకంఠారెడ్డి, కొండపి ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, మాజీ చైర్మెన్ గొర్రెపాటి రామయ్యచౌదరి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బి.నారాయణస్వామి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కవిత, ఏపీఎంలు గోపీనాథ్, కోటేశ్వరరావు, జైరాజ్, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా కొండపి మండలం ముప్పవరంలో శనివారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాడి సమృద్ధిగా ఉంటుందన్నారు. అందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. పాడి రైతులకు సబ్సిడీ ద్వారా దానా, పశుగ్రాసం, మినరల్ మిక్చర్ ఇస్తున్నామని తెలిపారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం స్వామి, సత్య పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశుపోషకులకు సబ్సిడీ దాణాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ముప్పవరం సర్పంచ్ బత్తుల సులోచన పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు నమూనా చెక్కును అందజేస్తున్న మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య

రోడ్డు ప్రమాదంలో సైకిలిస్టు మృతి

సింగరాయకొండ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సైకిల్‌పై వెళ్తున్న వృద్ధుడిని టిప్పర్ ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శనివారం సింగరాయకొండ వద్ద లారీ యూనియన్ ఆఫీస్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. టంగుటూరు గ్రామానికి చెందిన సానికొమ్ము మాణిక్యరావు (70) గ్రామాలు తిరుగుతూ ఆయుర్వేద వైద్యం చేస్తుంటారు. రోజూమాదిరిగానే హైవేపై సైకిల్ మీద వెళ్తుండగా కంకర లోడుతో వస్తున్న టిప్పర్ డ్రైవర్ నిద్రమత్తులో ఢీకొట్టాడు. దీంతో మాణిక్యరావు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గంజాయి తాగే యువకులతో ప్రమాణం చేయిస్తున్న ఎస్సై

గంజాయి తాగుతున్నవారికి కౌన్సెలింగ్

ఒంగోలు క్రైం,నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గంజాయి తాగుతున్న యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారితో ప్రమాణం చేయించారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. శనివారం స్థానిక ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణంలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై శివరామయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలో గంజాయి తాగుతున్న యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలను సేకరించారు. అదే సమయంలో ఎవరి ద్వారా గంజాయి కొనుగోలు చేస్తున్నారు అనే సమచారాన్ని రాబట్టారు. అనంతరం గంజాయి తాగడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ కౌన్సెలింగ్ ఇచ్చారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి బిడ్డల జీవితాలను జాగ్రత చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఇక నుంచి గంజాయి తాగమని ప్రమాణం చేయించారు.

ఏకలవ్యనగర్‌లో పేకాడుతున్న ఐదుగురి అరెస్టు

స్థానిక ఏకలవ్యనగర్‌లో పేకాడుతున్న ఐదుగురుని అదుపులోకి తీసుకొని రూ. 4,500లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిని ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

జాబ్‌మేళాలో 329 మందికి ఉద్యోగాలు

ఒంగోలు(విద్య),నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏకేవీకే డిగ్రీకళాశాలలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 329 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాకు 515 మంది హాజరు కాగా 34 కంపెనీలు పాల్గొన్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. రవితేజ తెలిపారు. పట్టణ ప్రాంత యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించటమే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకోవాలని రవితేజ కోరారు. వివిధ రంగాలలోని ఉపాధి అవకాశాల గురించి ఎంప్లాయిమెంట్ అధికారి రమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏకేవీకే కళాశాల అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ కె .రామిరెడ్డి పాల్గొన్నారు

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు, పేపరు పంపిణీ విషయంలో సమస్యలు ఉన్నా సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411484
ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి.
వివాహ, షష్టిపూర్తి, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగ, వ్యాపార, లీగల్ ప్రకటనలు,
శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి
మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥
ఒంగోలు : 99854 11071, 95053 05888, 97036 18694, 96525 55752, 99854 11483
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11071
గిద్దలూరు : 99859 21358

ఊరూరా బెల్టుషాపులు

- ఏరులై పారుతున్న మద్యం
- పుల్లలచెరువు మండలంలో 60కి పైగా షాపులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

పుల్లలచెరువు,నవంబరు 22(ఆంధ్రజ్యోతి):పుల్లలచెరువు మండలంలో ఊరూరా మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపుల ద్వారా రాత్రింబవళ్ళు మద్యం అమ్మకం జరుగుతోంది. పుల్లలచెరువు మండలంలో కరువుతో తాగు నీటి కొరత ఉన్న గ్రామాలు ఉన్నాయి కానీ మద్యం దొరకని గ్రామాలు లేవంటే అతిశయోక్తి కాదు.పుల్లలచెరువు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం 3 మద్యం షాపులకు అనుమతి ఇచ్చింది. తొలుత వారం పాటు హడావిడి చేసిన అధికారులు ఆ తర్వాత మిన్నకుండిపోయారు. మండలంలో చిన్న చితకా గ్రామాలు 36కు పైగా ఉన్నాయి.ప్రతి గ్రామంలోని బడ్డీ కొట్లలో మద్యం గొలుసు దుకాణాలుగా రాత్రింబవళ్ళు జోరుగా సాగుతున్నాయి. కొన్ని గ్రామాలో దేవుడి పేరుతో వేలం పెట్టి ఆధికారకంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ప్రధానంగా మద్యం షాపుల ద్వారా నేరుగా ఆటోల ద్వారా 10 రూపాయలు అదనంగా తీసుకొని కావాల్సినంత మద్యాన్ని బెల్టు షాపులకు డెలివరీ చేస్తున్నారు. బెల్టుషాపు నిర్వాహకులు బాటిల్‌కు 20 రూపాయలు అదనంగా తీసుకొని మందుబాబులకు ఎనీటైమ్ అమ్ముతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 60 కి పైగా బెల్టుషాపులు ఉన్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తొంగిచూడటం లేదు. నెలవారి మామూళ్లు తీసుకొని విచ్చలవిడిగా మద్యం బెల్టుషాపులకు అనుమతులు ఇచ్చారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకొని బెల్టుషాపులకు అడ్డుకట్ట వేయాలని మహిళలు కోరుతున్నారు.



పుల్లలచెరువు మండలంలో ఆటో ద్వారా బెల్టుషాపులకు తరలుతున్న మద్యం

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

రియల్ ఎస్టేట్.. ఆఫర్

n గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు అమ్మకానికి ! 12సం॥ అద్దె గ్యారంటీతో మీ పెట్టుబడికి భద్రత.. 12 నెలల అద్దె అడ్వాన్స్ మరియు ప్రతి రెండు సం॥లకు 10% అద్దె పెరుగదల పక్కా ! బ్యాంక్ లోన్ సదుపాయం. ఇది కేవలం ఇల్లుకాదు - గ్యారెంటీ ఆదాయ మార్గం సంప్ర॥ మానస సెల్: 89774 58385
AJO-0268072

స్థలము అమ్మబడును

n ఒంగోలు గుంటూరు రోడ్డులోని A1 ఫంక్షన్‌హాల్ ఎదురు రోడ్డులో వ్యాపారమునకు అనుకూలమైన 18 గదులు / 9 గదులు స్థలము అమ్మబడును. సంప్ర॥ నారాయణరావు సెల్: 94405 63799
AJO-0268071

బిల్డింగ్ / స్థలము అమ్మబడును

n ఒంగోలు నగరంలోని ఆటోనగర్ నందు కన్‌స్ట్రక్షన్‌తో పూర్తి గల బిల్డింగ్, ప్లాట్ నెం 99, 24 గదుల బిల్డింగ్ అమ్మబడును. (త్రోవగుంట మెయిన్ రోడ్‌లో గల 46 గదుల ఖాళీ స్థలము అమ్మబడును) సంప్ర॥ 84998 60666
AJO-0268074

TOLET-COMMERCIAL

n హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లు అద్దెకు కలదు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. ☎ 94905 11849
AJB-235771

PLOT FOR SALE

n కొండవీడు ఇస్కాన్ టెంపుల్ ప్రైసెస్ పార్క్, ఏపీ ప్రభుత్వ లాజిస్టిక్ పార్క్, వినోదక్రీడల ప్రాంత పరిధిలో గల జయకృష్ణ బృందావనం వెంచర్ 60' రోడ్‌కు CRDA అప్రూవ్డ్ ప్లాటు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర॥ 90523 65959.
AJG-249440

రియల్ ఎస్టేట్

n శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొను॥ అమ్ము॥ మరియు లీజ్ కొరకు సంప్ర॥ చంద్రమౌళినగర్ 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, 98490 38672, 81869 46260.
AJG-0267462

ఉద్యోగావకాశాలు

n గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము : 10,000/- నుండి 13,000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును), విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరములకొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 91000 24059.
AJG-6279

WANTED IMMEDIATELY

n 1) సైట సూపర్‌వైజర్, 2) సైటు ఇంజనీర్స్‌గా మా కన్‌స్ట్రక్షన్ నందు పనిచేయుటకు అనుభవము కలిగిన అభ్యర్థులు వెంటనే కావలెను. విద్యార్హత, 1). ఏదేని డిగ్రీ / ఇంటర్, 2). B.Tech Civil or Diploma Civil, సెల్: 6304413121
AJO-0268070

జ్యోతిష్య పీఠం

n పండిట్, వి.శంకర్ శాస్త్రి (శ్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్) త్రికాల భద్రకాళి అఘోరి పూజ 108 శాకపత్ర గ్రంధం ద్వారా, విద్య ఉద్యోగం భార్యాభర్తల గొడవలు, స్త్రీ పురుష ప్రేమ వివాహము, వ్యాపార లాభనష్టాలు కోర్టు కేసులో ఎలాంటి సమస్యలు ఉన్న రెండు రోజుల్లో ఫోన్ ద్వారా పరిష్కార మార్గము చెప్పబడును. సంప్ర॥ సెల్ 9866296858
AJO-0268454

రియల్ ఎస్టేట్

n గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మర్యాదైనా ప్లాట్లు అ/కొ. సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత, Ph : 9492770739.
AJG-951

WANTED

n Social teacher - 8th to 10th classes, Science, English teachers - 6th, 7th, 8th classes in a historical School, Chimakurthy, Salary : Based on your talent Contact : 83092 31003, 98498 56656.
AJO-509

వధువు కావలెను

n 53 సంవత్సరాల కాపు డ్రైవర్స్ వరునకు 46 సంవత్సరాల పైబడిన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర. 9493612983 (నో బ్రోకర్స్)
AJH-003612

క్లాసిఫైడ్ ప్రకటన
బ్లాక్ & వైట్ 4 లైన్లు రూ. 190/-
ప్రతి అదనపు లైనుకు రూ.45/-
కలర్ 4 లైన్లు రూ. 220/-
ప్రతి అదనపు లైనుకు రూ.50/-
5% GST అదనం

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

పల్లెలకు చేరని ప్రగతిచక్రాలు

- ఆర్టీసీ బస్సులకు నోచుకోని గ్రామాలు
- ఆటోల్లో కిక్కిరిసిన ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

కంభం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేందుకు ఆర్టీసీ ప్రవేశపెట్టిన పల్లెవెలుగు బస్సులు జాతీయ రహదారులకే పరిమితమయ్యాయి. దీంతో పల్లె ప్రజలు రవాణా సదుపాయం కోసం అల్లాడిపోతున్నారు. కంభం కేంద్రంగా అర్ధవీడు, బేస్తవారపేట, కంభం మండలాలలోని అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించే పరిస్థితి కనిపించడం లేదు. కంభం మండలంలో కందులాపురం, ఎల్‌కోట, లింగోజిపల్లి, రావిపాడు, ఔరంగాబాద్, నర్సిరెడ్డిపల్లి, ఎర్రబాలెం, అర్ధవీడు మండలంలో బసిరెడ్డిపల్లి, బేస్తవారిపేట, మండలంలోని ఖాజీపురం, అగ్రహారం, తదితర గ్రామాలకు నేటికీ బస్సు సౌకర్యం లేదు. ఆటోలే శరణ్యం. మండలంలో ఒకప్పుడు ఏ మారుమూల ప్రాంతం చూసినా ఎర్రబస్సులు తళుక్కుమనేవి. తర్వాత వాటి సంఖ్యను కుదించేశారు. వేరే దారి లేక ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. కానీ మారుమూల పల్లెలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పలు గ్రామాల మహిళా ప్రయాణికులు కూడా ఆటోలను ఆశ్రయించాల్సిన



ఆటోలో నిండుగా వెళ్తున్న ప్రయాణికులు

పరిస్థితి ఏర్పడింది. ఆటో కార్మికులు ఆర్టీసీ కన్నా అధిక చార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణీకుల జేబులకు చిల్లులు పడుతోంది. దీనికి తోడు ఆటో నిండే వరకు గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కిస్తుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఆటో ఎక్కినా గమ్యం చేరుకుంటామన్న గ్యారెంటీ లేకపోయిందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో కందులాపురం, రావిపాడు, అగ్రహారం తదితర గ్రామాలకు పల్లె బస్సులు వెళ్లేవి. మధ్యలో



పల్లె వెలుగు బస్సు

వాటి సర్వీసులను నిలిపి వేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పల్లె ప్రాంతాలకు బస్సులు నడపాలని పలువురు కోరుతున్నారు.

హుండీ లెక్కింపు

గిద్దలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీపాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు శ్రీపాతాళ నాగేశ్వరస్వామికి, అలాగే పార్వతిదేవి వద్ద ఉన్న హుండీలలో భక్తులు వేసిన కానుకల లెక్కింపు కార్యక్రం నిర్వహించారు. రూ.1.76లక్షలు హుండీలో లభించినట్లు దేవదాయ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు వేములపాటి చంటి, రాచర్ల కాసులు, మహిళలు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

గిద్దలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి శతవర్ష జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 4వ రోజు శనివారం స్థానిక ప్రేమసుధా మందిరంలో సామూహికంగా శ్రీసత్యసాయి వ్రతాల్లో మహిళలు పెద్ద ఎత్తున వ్రతాల్లో పాల్గొన్నారు. బాలవికాస్ బాలబాలికలచే నిర్వహించిన నాటక ప్రదర్శన అందరినీ అలరించింది. సత్యసాయి సేవాసమితి కన్వీనర్ సూరె అనంతరామయ్య, కమిటీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, నారాయణరావు, వేణుగోపాల్, శింగరి ప్రసాద్ పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీవో శైలజ

ఈకేవైసీ చేయించుకోవాలి

ఎర్రగొండపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ పథకం జాబ్ కార్డులు కలిగి ఉన్న వారందరూ తప్పనిసరిగా ఈకేవైసీని చేయించుకోవాలని ఏపీవో శైలజ అన్నారు. ఎర్రగొండపాలెం పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉపాధిహామీ పనులపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో శైలజ మాట్లాడుతూ జాబ్‌కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పిస్తామని చెప్పారు. ఈకేవైసీతో మీ ఖాతకు భద్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమానికి సర్పంచి ఆర్ అరుణాబాయ్ అధ్యక్షత వహించారు, పంచాయతీ కార్యదర్శి పీ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

పుల్లలచెరువు : గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి కూలీలు పని చేసేందుకు పనులను గుర్తించాలని ఎంపీడీవో వి.సంజీవరావు అన్నారు.శనివారం మండలంలోని శతకోడు, మానేపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ సభ ద్వారా గ్రామాల్లో చేయవలసిన పనులు, పని డిమాండ్‌ను తీసుకోవడం ,ఉపాధి హామి జాబ్ కార్డుల్లో తప్పులను సరిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాచర్ల : అర్హత ఉండి జాబ్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకున్న వారందరికీ మంజూరు చేస్తామని ఉపాధి హామీ ఈసీ జేవి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులకు సంబంధించి శనివారం గ్రామసభలు జరిగాయి.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ



బహూకరించిన మైక్‌సెట్‌తో దాతలు, ఉపాధ్యాయులు

తర్లుపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన అంబవరం నేతాజీరెడ్డి పాఠశాలకు ప్రింటర్ స్కానర్‌ను బహూకరించారు. గతంలో వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలకు రెండు వేల లీటర్ల మంచినీటి ట్యాంక్‌ను కూడా బహూకరించారు. ప్రస్తుతం పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు నందాల్య నాగేశ్వరరావు పోర్టబుల్ మైక్ సెట్‌ను బహూకరించారు. అతడిని ఎస్ఎంసీ చైర్మన్ వెన్న రాజారామిరెడ్డి, తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

గిద్దలూరు, నవంబరు 22 (ఆంధ్రప్రదేశ్) : కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సంఘ కన్వీనర్ నరసింహులు మాట్లాడుతూ లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మురళి, రంగయ్య, చంటయ్య, పాపయ్య పాల్గొన్నారు.

మార్కాపురం వన్‌టౌన్ : కార్పొరేట్ల లబ్ధి కోసమే కేంద్రం నాలుగు లేబర్ లోడ్స్ తీసుకొచ్చిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డీకేఎం రఫీ అన్నారు. నాలుగు లేబర్ లోడ్‌లను వ్యతిరేకిస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం కార్మికులు ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, హరి, సలామ్ ఖాన్, అన్వర్, కనకయ్య, గురునాథం పాల్గొన్నారు.

రాత్రివేళల్లో యథేచ్ఛగా పెట్రోల్ చోరీ

- రోడ్డుపై పార్కు చేసిన ద్విచక్ర వాహనాల నుంచి తీస్తున్న వైనం
- ఫిర్యాదులు అందడం లేదనే సాకుతో పట్టించుకోని పోలీసులు

గిద్దలూరు టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు చోట్ల రాత్రి వేళల్లో పెట్రోల్ చోరీ చేసే వారి సంఖ్య పెరిగిపోయింది. పోలీసులు పహారాపై అంత దృష్టి సారించకపోవడంతో వీరి ఆటలు కొంతకాలంగా నిరాటంకంగా సాగుతున్నాయి. పలు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల పెట్రోల్‌ను చోరీ చేస్తున్నారు. దొంగలు తెలివిగా ఒక్కోసారి ఒక్కో ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని ఆయా ప్రాంతాలలో తమ పని కానిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల వాసులు ఏదో ఒక సారి అలా జరిగింది అంటూ ఊరుకుంటున్నారు. చాలా ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉండడంతో ఎవరు చేస్తున్నారో కూడా బయట పడుతున్నది. 2, 3 ద్విచక్ర వాహనాలపై అర్ధరాత్రి దాటిన తరువాత వీధుల్లో వీరు తిరుగుతున్నాయి. ఇంటి ముందర ఆపివున్న వాహనాల నుంచి సులభంగా పెట్రోలు చోరీ చేస్తున్నారు. చెడు అలవాట్లకు బానిసలైన యువత డబ్బుల కోసం ఈ చోరీలకు పాల్పడుతున్నారు. వీరి వద్ద లీటరు పరిమాణంలో నాలుగైదు సీసాలు ఉంచుకుని వాహనాల నుంచి చోరీ చేసిన పెట్రోల్‌తో నింపుకుని వెళ్లిపోతున్నారు. అయితే ప్రజల నుంచి ఫిర్యాదులు లేవనే సాకుతో పోలీసులు అసలు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో నిఘా సరిగ్గా ఉండక పోవడం, అర్ధరాత్రి యువకులు ఎందుకు తిరుగుతున్నారో పోలీసులు ఆరా తీయక పోవడంతో ఈ పెట్రోల్ దొంతనాలు సాగుతున్నాయి.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ఏ సమస్య వచ్చినా వెన్నంటే ఉంటా

యాదవ కార్తీక సమారాధనలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): యాదవులకు ఏ సమస్య వచ్చినా వెన్నంటే ఉండి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం మండలంలోని క్రిష్ణంశెట్టిపల్లె సమీపంల శ్రీఏగువ భీమలింగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో నియోజకవర్గ యాదవ కార్తీక వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భీమలింగేశ్వర ఆలయంలో శివునికి పూజలు చేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత బుడత తిమ్మయ్య, మార్కెట్‌యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు బోనేని రమణమ్మ, కంభం జడ్పీటీసీ సభ్యుడు కొత్తపల్లి జ్యోతి, కొమరోలు, అర్ధవీడు మండలాల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, బండ్లమూడి ఆంజనేయులు, సర్పంచ్‌లు రాజగోపాల్, పసుపుల మల్లీశ్వరయ్య, కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్‌యాదవ్, బిల్లా రమేష్, టీడీపీ నాయకులు కొత్తపల్లె శ్రీను, బొర్రా రాఘవేంద్రయాదవ్, వేణుగోపాల దేవస్థాన అధ్యక్షుడు చల్లా బాలనరసింహులు, యాదవ సంఘం నాయకులు జింకా వెంకటేశ్వర్లు, ఒ.వెంకటయ్య, నంద్యాల శ్రీనివాసులు, కమ్మనేతల విజయరామరాజు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd Badvel Branch of Kadapa District issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Pathakota Ramesh S/o Venkateswarlu** Reddypalli Village, Kalasapadu Mandal, Kadapa Dist by mortgaing the below schedule mentioned property as security by way of Registered mortgaged. And As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE** : Prakasam District, Markapur Regd. Dist. Markapur Municipality, 1165/B1 & 1165/B7A, an extent of 228 Sq.Yrds vacant site of Plot No. 23 **Boundaries ;** East : Plot No.41 Vacant Site, South : Plot No. 24 Vacant Site, West : 18 feet width Road, North : 1/2 part of vacant site in Plot No. 22 belongs to Kalva Suresh i.e. admeasuring that East to West : 57 feet, North to South : 36 feet, in total an extent of 228 Sq. Yards or 191.52 Sq. Mts vacant site.

Yours faithfully
BODDU PRAKASH, M.Sc., M.Ed., L.L.B.
Advocate, Giddalur, Cell : 93934 56730

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd Badvel Branch of Kadapa District issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Pathakota Ramesh S/o Venkateswarlu** Reddypalli Village, Kalasapadu Mandal, Kadapa Dist by mortgaing the below schedule mentioned property as security by way of Registered mortgaged. And As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE** : Prakasam District, Markapur Regd. Dist. Cumbum Sub-Registrar Registration, Bestavaripeta Mandal, Bestavaripeta Grama Panchayat Village land limits in Sy.No.s 41, 42, 43 & 44, near D.No. 9/112, vacant site of Plot Nos. 212 & 213 an extent of 144.44 Sq. yards or 121.32 Sq. Mts. **Boundaries ;** East : Plot Nos. 214 & 215, South : Plot No. 211, West : Road, North : Road i.e. admeasuring that East to West : 50 feet, North to South : 26 feet, in total an extent of 144.44 Sq. Yards or 121.32 Sq. Mts vacant site.

Yours faithfully
BODDU PRAKASH, M.Sc., M.Ed., L.L.B.
Advocate, Giddalur, Cell : 93934 56730

భక్తిశ్రద్ధలతో హోమగుండం

పొదిలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పొదిలి పట్టణంలో శుక్రవారం అ య్యప్ప భక్తులు హోమగుండం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి అయ్యప్ప భక్తులు హోమ గుండంలో నడిచేందుకు ఒక్క పొద్దు ఉన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి దీక్షధారులు తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. హోమగుండంలో నడిచి భక్తిని చాటుకున్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తా

కంభం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు జవహర్ నవోదయలో ఈనెల 21వ తేదీ నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీల్లో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 17 బాయ్స్ అథ్లెటిక్స్‌లో దూదేకుల ఖాదర్ బాషా 3కి.మీ రన్నింగ్ విభాగంలో మొదటి స్థానం, కంచి శివ నగేష్ హ్యామర్ త్రో విభాగంలో ద్వితీయ స్థానం, మ్యాంద్ర మనోజ్ కుమార్ లాంగ్ జంప్ విభాగంలో తృతీయ స్థానం సాధించారు. విజేతలు ఈనెల 24, 25న వినుకొండలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటున్న సందర్భంగా ఎంఈవో అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయులు సంపంగి సుబ్రమణ్యం, కదిరి పోగు విజయ్ కు మార్ విజేతలను అభినందించారు.

ఘనంగా గంగమ్మ, గౌరమ్మల నిమజ్జనం



గంగమ్మ, గౌరమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు

గిద్దలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం గంగమ్మ, గౌరమ్మల నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. గత నెల రోజులుగా దేవస్థానంలో నిత్య పూజలు అందుకున్న గంగమ్మ, గౌరమ్మలను మహిళలు ఊరేగింపుగా కెఎస్‌పల్లి భీమలింగేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో గల సగిలేరునదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా అమ్మవారిశాలలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించగా వందలాది మంది కుంకుమ పూజ నిర్వహించారు. అరటి దొన్నెలలో కార్తీక దీపాలను వదిలి గంగమ్మ, గౌరమ్మలకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు వాడకట్టు రంగసత్యనారాయణ, కార్యదర్శి తుమ్మలపెంట సత్యనారాయణ, కమిటీ ప్రతినిధులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్దన్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి

స్టడీ అవర్స్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయండి

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ప్రగతిలో ప్రణాళిక ప్రకారం పని చేయాలని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక పాఠశాలలో శనివారం కాంప్లెక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను అమలు చేసి, ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం పరచాలన్నారు. కార్యక్రమంలో ఎబీవో రాందాస్ నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల : పదవతరగతి విద్యార్థుల కోసం స్టడీ అవర్స్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఎంఈవో నరసింహారావు చెప్పారు. మండలంలోని గొట్లగట్టు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం కాంప్లెక్స్ చైర్మన్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారిగా వ్యవహరించిన నరసింహారావు మాట్లాడారు. కార్యక్రమంలో వెలిగొండ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహిం, గొట్లగట్టు కేజీబీవీ ప్రిన్సిపాల్ సురేఖ, మండల అకాడమిక్ ఫోరం సభ్యులు మండ్లా రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, మురళి, గీతా, తిరపతయ్య, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వామిత్వలో గ్రామ కంఠాలకు పట్టాలు



మాట్లాడుతున్న సర్పంచ్ జయరామిరెడ్డి

కొమరోలు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్వామిత్వ సర్వే ద్వారా గ్రామంలోని గ్రామ కంఠాలకు పట్టాలు మంజూరు చేస్తున్నారని సర్పంచ్ ముత్తుముల జయరామిరెడ్డి అన్నారు. మండలంలోని బాదినేనిపల్లి గ్రామ పంచాయితీలో జరిగిన స్వామిత్వ సర్వే గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వామిత్వ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎంపీడీవో సానికొమ్ము సత్యం మాట్లాడుతూ గ్రామ కంఠాలు, పట్టాలు, నివేశన స్థలాలను గుర్తించి పట్టాలు మంజూరు చేస్తున్నారని, వాటిని లబ్ధిదారులు సరిచూసుకొని తప్పులు ఉంటే తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, విఆర్వో రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి నరేష్, రమ్యశ్రీ, సర్వేయర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన



కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సిబ్బంది

ఎర్రగొండపాలెం రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మహిళల పునరుత్పత్తి ఆరోగ్యం, రుతుక్రమ సమస్యపై విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ అవరణలో అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫౌం డేషన్ కార్యనిర్వాహకులు డాక్టర్ భార్గవి బాలికల, మహిళలకు ఆరోగ్యాన్ని పెంపొందిచడానికి అవసరమైన సలహాలు, సూచనలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్స్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

గిద్దలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన వారు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సహాయ బీసీ సంక్షేమ అధికారి దమ్మాల ప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులకు డిసెంబరు 5వ తేదీన స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి అర్హత సాధించిన వారికి డిసెంబరు 10 నుంచి విజయవాడలో ఉచిత శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు 10, ఇంటర్, డిగ్రీ కోర్సుల మార్కుల లిస్టులు, స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువపత్రాలు, లక్ష లోపు ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్, 2 ఫొటోలతో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఏపీ బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9989285530, 08592-231232 సంప్రదించాలని పేర్కొన్నారు.

నీటి ట్యాంక్ ఉన్నా నిరుపయోగమే

మార్కాపురం రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చింతగుంట్ల గ్రామ ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఎదురుగా మీనీ ట్యాంకు ఉంది. కానీ కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంది. ట్యాంక్‌ను వినియోగంలోకి తేవాలని అంగన్‌వాడీ సిబ్బంది పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. అందుబాటులో మీనీ ట్యాంకు, చేతి పంపు ఉన్నా ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల నీటి అవసరాల కోసం చుట్టుపక్కల ఇళ్లకు వెళ్లి తెచ్చుకుంటున్నామని వారు తెలిపారు. ట్యాంక్‌ను బాగు చేయాలని కోరుతున్నారు.



చింతగుంట్లలో నిరుపయోగంగా ఉన్న ట్యాంక్

గ్రామ స్థాయి నుంచి సమస్యలను తెలుసుకోవాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి ఈశ్వరయ్య

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మార్కాపురం ప్రాంతీయ సీపీఐ వర్క్‌షాప్ అందే నాసరయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ.. పశ్చిమ ప్రకాశంలో సీపీఐ ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిందన్నారు. ప్రజా పోరాటాలను కొనసాగించడం ద్వారా పూర్వ వైభవం వస్తుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు కమ్యూనిస్టు పార్టీకి చెందిన పూలసుబ్బయ్య పేరు పెట్టడం వెనుక ఆయన కృషిని అర్థం చేసుకోవాలన్నారు. డిసెంబర్ 28న ఖమ్మంలో జరిగే పార్టీ శతాబ్ది వేడులకు తరలిరావాలని ఈశ్వరయ్య కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, నాయకులు క్రిష్ణ గౌడ్, యాసిన్, ఖాసిం పాల్గొన్నారు.





ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

పామూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నల్లబర్లీ పొగాకు చేయవద్దని ఏవో టి.అబ్రహంలింకన్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యామ్నాయ పంటలైన మినుము, శనగ, మిరప, సోయచిక్కుడు సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. తెల్లబర్లీ సాగుచేసే రైతులు తప్పకుండా సంబంధిత ప్రైవేట్ కంపెని ప్రతినిధి ద్వారా సాగు ఒప్పందం కలిగి ఉండాలని సూచించారు. సమావేశంలో వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

చందలూరులో హ్యాండ్‌బాల్ పోటీల క్యాంపు ప్రారంభం

దర్శి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ అండర్-14 బాలుర క్యాంపు ప్రారంభించారు. ఎంఈవో రమాదేవి ఈ క్యాంపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. ఈక్యాంపు వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.గురుప్రసాద్, పీడీ ఆంజనేయులు, విద్యాకమిటీ చైర్మన్ బాలనర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి సహకారం

పామూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పామూరు మేజర్ పంచాయతి పరిధిలోని గోపాపురంలో వెలసిఉన్న శ్రీహజరత్ కరీముల్లాషా ఖాదరి ఉరఫ్ కాలేష పీర్ మస్తాన్ వలీ దర్గా అభివృద్ధికి టీడీపీ నాయకుడు షేక్ షంషూర్ సైరాబాను దంపతులు ఆర్థికసాయం అందజేశారు. శుక్రవారం రాత్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా దర్గా ముజావర్ పొదిలి గౌస్‌బాషా వారిని సన్మానించారు.

తిరుపతికి నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

పామూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కనిగిరి ఆర్టీసీ బస్ డిపో నుంచి పామూరు మీదుగా తిరుపతికి శనివారం రెండు నూతన బస్ సర్వీసులను డిపో మేనేజర్ ఎండీ సహానబేగం ప్రారంభించినట్లు ఏసీడీ సీహెచ్ సుబ్బారావు తెలిపారు. శనివారం పామూరులోని ఆర్టీసీ బస్ స్టేషన్‌లో నూతన బస్ సర్వీస్‌ల గురించి ప్రచారం చేశారు. ప్రతిరోజు ఉదయం మొదటి బస్సు 7.30 నిమిషాలకు, రెండో బస్సు ఉదయం 8.30లకు పామూరు నుంచి తిరుపతికి అల్ట్రా డీలక్స్ బస్సులు బయలు దేరుతాయని తెలిపారు. ఈసర్వీసులను నెల్లూరు, తిరుపతికి వెళ్లే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd Badvel Branch of Kadapa District issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Pathakota Ramesh S/o Venkateswarlu** Reddypalli Village, Kalasapadu Mandal, Kadapa Dist by mortgaing the below schedule mentioned property as security by way of Registered mortgaged. And As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard, **SCHEDULE** : Prakasam District, Markapur Regd. Dist. Markapur Municipality, 1165/B1 & 1165/B7A, an extent of 228 Sq.Yrds vacant site of Plot No. 23 **Boundaries** ; East : Plot No.41 Vacant Site, South : Plot No. 24 Vacant Site, West : 18 feet width Road, North : 1/2 part of vacant site in Plot No. 22 belongs to Kalva Suresh i.e. admeasuring that East to West : 57 feet, North to South : 36 feet, in total an extent of 228 Sq. Yards or 191.52 Sq. Mts vacant site.

Yours faithfully
BODDU PRAKASH, M.Sc., M.Ed., L.L.B.
Advocate, Giddalur, Cell : 93934 56730

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd Badvel Branch of Kadapa District issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Pathakota Ramesh S/o Venkateswarlu** Reddypalli Village, Kalasapadu Mandal, Kadapa Dist by mortgaing the below schedule mentioned property as security by way of Registered mortgaged. And As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard, **SCHEDULE** : Prakasam District, Markapur Regd. Dist. Cumbum Sub-Registrar Registration, Bestavaripeta Mandal, Bestavaripeta Grama Panchayat Village land limits in Sy.No.s 41, 42, 43 & 44, near D.No. 9/112, vacant site of Plot Nos. 212 & 213 an extent of 144.44 Sq. yards or 121.32 Sq. Mts. **Boundaries** ; East : Plot Nos. 214 & 215, South : Plot No. 211, West : Road, North : Road i.e. admeasuring that East to West : 50 feet, North to South : 26 feet, in total an extent of 144.44 Sq. Yards or 121.32 Sq. Mts vacant site.

Yours faithfully
BODDU PRAKASH, M.Sc., M.Ed., L.L.B.
Advocate, Giddalur, Cell : 93934 56730



గుంటూరు : కీర్తన	రేపల్లె : రాజ్యలక్ష్మీ
గుంటూరు : బాలీవుడ్	మంగళగిరి : అన్నపూర్ణ
గుంటూరు : ఫోనిక్స్‌మాల్ (మల్టీ)	ఉండవల్లి : రామకృష్ణ
గుంటూరు : వి ప్లాటినో	బాపట్ల : విజయకృష్ణ
గుంటూరు : జి.ఎల్.ఈ.సినిమాస్	పొన్నూరు : శ్రీలక్ష్మీ
ఒంగోలు : గోపి	పిడుగురాళ్ళ : అశ్విని
ఒంగోలు : రవిప్రియమాల్	సత్తెనపల్లి : సాయికృష్ణ
తెనాలి : సంగమేశ్వర	వినుకొండ : కీర్తిడీలక్స్
నరసరావుపేట : గీతామల్టీప్లెక్స్	మాచర్ల : వెంకటేశ్వర
చీరాల : సురేష్‌మహల్	అద్దంకి : మిని VNS

Vamsi Nandipati Entertaiment LLP release

వసతి గృహాలను వేధిస్తున్న వార్డెన్ల కొరత

» ఇన్‌చార్జులే దిక్కు
» వాచ్‌మెన్‌ల పర్యవేక్షణలో కొనసాగుతున్న వైనం

దొనకొండ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వసతి గృహాలను వార్డెన్ల కొరత వేధిస్తోంది. సరిపడ సంక్షేమాధికారులు లేకపోవడంతో ఇన్‌చార్జ్‌లతో నెట్టుకొస్తున్నారు. దొనకొండలోని బీసీ బాలుర వసతి గృహానికి ఈఏడాది పాఠశాలల ప్రారంభం నుంచి వార్డన్ లేరు. దీంతో బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ ప్రభావతి ఇన్‌చార్జ్‌గా కొనసాగారు. ఆమె రెండునెలల క్రితం ఉద్యోగోన్నతితో అద్దంకికి బదిలీపై వెళ్లారు. ఫలితంగా, దర్శిలోని బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ పుల్లారావు దొనకొండ బీసీ బాలుర హాస్టల్‌కు ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అలాగే, దర్శిలోని బీసీ బాలికల కాలేజీ హాస్టల్ వార్డెన్ వనజ దొనకొండ బీసీ బాలికల హాస్టల్‌గా ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. వీరు ఉదయం దర్శిలోని రెగ్యులర్ హాస్టల్‌లో, సాయంత్రం దొనకొండలోని ఇన్‌చార్జ్ హాస్టల్‌కు రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ హాస్టళ్లలో వాచ్‌మెన్, కుక్‌ల ఆధ్వర్యంలో పర్యవేక్షణ తూతూమంత్రంగా సాగుతోంది.


దొనకొండలోని బీసీ బాలుర వసతి గృహం

ఎస్సీ బాలుర హాస్టల్-2కు గత రెండేళ్లుగా రెగ్యులర్ వార్డెన్ లేకపోవటంతో ఎస్సీ బాలుర హాస్టల్-1 వార్డన్ నాయక్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన స్థానికంగా ఉండటంతో రెండు హాస్టళ్లను పర్యవేక్షిస్తున్నారు. మూడు వసతి గృహాలకు ఇన్‌చార్జ్‌ల పర్యవేక్షణ తలకు మించిన భారంగా మారింది. ఒక మండలంలో పనిచేస్తున్న వార్డెన్‌కు వేరే మండలంలో అదనపు బాధ్యతలు అప్పగిస్తే రెండుచోట్ల విద్యార్థుల బాగోగులు ఎలా చూస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులు ఈహాస్టళ్లలో ఉండి చదువుకుంటున్నారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో పర్యవేక్షణ లేకపోతే విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ వార్డెన్‌లను నియమించి విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

» అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశం

కనిగిరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో నియోజకవర్గస్థాయి విద్యుత్ శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో రూ.95 కోట్లతో ఆర్డీఎస్ పథకం కింద పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈపథకం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరితిగతిన మరింత నాణ్యతతో నిర్వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేవిధంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, మరమ్మతులు అవసరమైన ప్రాంతాలు ఉంటే వాటిని గుర్తించి మార్పులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, కాలనీల్లో మరమ్మతులకు గురైన స్తంభాలు, కేబుల్ వైర్ల మార్పిడికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

రోడ్ల మధ్య అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విరిగిన స్తంభాలు, విద్యుత్ లైన్లతో ప్రమాద అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్తవారిని నియమించుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఏమైన సమస్యలు వస్తే తమ పరిదిలోనివి వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేనివాటిని ఉన్నతాధికారులకు నివేదించి పత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈలు ఉమాకాంత్, నాగేశ్వరరావు, ఏడీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి ఏడాది జైలు

దొనకొండ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని చోరీచేసిన సంఘటనలో నిందితుడికి దర్శి జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయాధికారి ఏడాది జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ టి.త్యాగరాజు తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వల్లపునేని శివరామకృష్ణ విత్తనాలు కొనుగోలు నిమిత్తం దొనకొండలోని మనగ్రోమోర్ సెంటర్‌కు నవంబరు 21, 2024న ద్విచక్ర వాహనంపై వచ్చాడు. తన వాహనాన్ని దుకాణం బయటపెట్టి లోపలకు వెళ్లి కొనుగోలు చేసుకొని తిరిగి వచ్చేసరికి కనిపించలేదు. చోరీకి గురైందని భావించి నవంబరు 23, 2024న దొనకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాడు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం కనపర్తి గ్రామానికి చెందిన ఉప్పతోళ్ల బాలయేసును అదుపులోకి తీసుకొని విచారించారు. ద్విచక్ర వాహనం చోరీ చేసినట్లు నిర్ధారించి కోర్టులో హాజరుపర్చారు. న్యాయాధికారి నిందితుడికి ఏడాదిపాటు సాధారణ జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ తెలిపారు.

వరి సాగుకు నీటిని విడుదలచేయాలి

» ఆయకట్టుదారుల డిమాండ్

పామూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మోపాడు రిజర్వాయర్ పరిధిలో వరి సాగుకు నీటిని విడుదల చేయాలని ఆయకట్టుదారులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మోపాడు రిజర్వాయర్ ఆయకట్టుదారులతో మోపాడు బంగ్లావద్ద జరిగిన సమావేశంలో ఇరిగేషన్ డీఈ కె.విజయ భాస్కరరెడ్డి మాట్లాడారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 17 అడుగులమేర నీటిమట్టం ఉందని చెప్పారు. ఏడు అడుగులమేర డెడ్ స్టోరేజి పోను మిగిలిన నీటితో ఆయకట్టుపరిధిలోని సుమారు రెండు వేల ఎకరాల్లో వరి సాగు 90 రోజుల పాటు నీటిని అందించగలమని తెలిపారు. లక్ష్మీనరసాపురం, తూర్పుకట్టకిందపల్లి, మోపాడు, బొట్లగూడూరు నీటి సంఘం పరిధిలోని రైతులు మాట్లాడుతూ వరిసాగుకు నీటిని విడుదల చేయాలన్నారు.


మాట్లాడుతున్న ఇరిగేషన్ అధికారులు

కంబాలదిన్నెకు చెందిన నీటి సంఘం చైర్మన్ చుంచు కొండయ్య, గోళ్ల భాస్కరరావు, ఏలూరి నరసింహారావు, మన్నం రమణయ్య, గోళ్ల వీరబాబు తదితరులు మాట్లాడుతూ కాలువలపై మోటార్ల ఏర్పాటును అరికట్టాలన్నారు. దీంతో ఆయకట్టుదారుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈక్రమంలో పోలీసులు రంగప్రవేశంచేసి ఆయకట్టుదారులను శాంతింపజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, నీటిసంఘం మాజీ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. చెరువుల అభివృద్ధిని విస్మరించారన్నారు. ప్రస్తుతం సమృద్ధిగా వర్షాలు కురవడంతో రిజర్వాయర్‌లోకి నీరు చేరిందన్నారు. రైతులు పంటలు సాగుచేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పంటల సాగుకు త్వరలో నీటిని విడుదలచేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

సమావేశంలో నీటిసంఘం చైర్మన్‌లు కమ్మ ప్రసాద్, పసుపులేటి గురుస్వామి, అశోక్, రైతు సంఘం నాయకులు నీరుకట్టు హరిప్రసాద్, ఎం.గిడ్డయ్యయాదవ్, ఇనిమెర్ల, ఎల్ఎన్‌పురం, మోపాడు, తూర్పుకట్టకింద పల్లి, బొట్లగూడూరు, కంబాలదిన్నె పంచాయతి పరిధి లోని ఆయకట్టుదారులు పాల్గొన్నారు.

ట్యాంక్ నిర్మించారు.. నీటి సరఫరా మరిచారు

» తొమ్మిదేళ్లుగా సాగర్ నీటి సరఫరా కోసం ఎదురుచూస్తున్న చింతలపాలెం గ్రామస్థులు

తాళ్లూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొద్దికూరపాడు పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రామంలో తొమ్మిదేళ్లుగా మంచినీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. దీంతో ప్రజలకు సాగర్‌నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. చింతలపాలెంలో 400 మందికి పైగా జనాభా ఉన్నారు. గ్రామంలోని బోర్లలో ఫ్లోరైడ్ నీరు వస్తుంది. దీంతో గత టీడీపీ పాలనలో లక్షలాది రూపాయలు వెచ్చించి మంచినీటి ట్యాంక్ నిర్మించారు. గ్రామానికి రామతీర్థం రిజర్వాయర్ దగ్గరిగా ఉండటంతో అక్కడినుంచి సాగర్ నీటిని అందించేందుకు పైపులైను ఏర్పాటుచేశారు. ప్రధాన వీధిలో కొళాయి కూడా ఏర్పాటు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు మంచి నీటిని అందించలేకపోయిందని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో ఫ్లోరైడ్ నీటిని తాగలేక మినరల్ వాటర్ ప్లాంట్‌ల వద్దకు వెళ్లి నీటిని కొనుగోలుచేసి దాహార్తి తీర్చుకుంటున్నామని చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చి 18నెలలు కావస్తున్నా వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు గైకొని మంచినీటి ట్యాంక్‌ను వినియోగంలోకి తెచ్చి సాగర్ నీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.


నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్


వాడుకలోలేని మంచినీటి కొళాయి

మొక్కుబడిగా ఉపాధి గ్రామ సభలు

తాళ్లూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకంలోని లోటుపాట్లను సరిదిద్దాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పంచాయతీల్లో ఒకేరోజు శనివారం గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించింది. తాళ్లూరు మండలంలో ఇవి తూతు మంత్రంగా జరిగాయి. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ ఆదేశంతో జిల్లా పీడీ జోసఫ్‌కుమార్ గ్రామ సభలు నిర్వహించి ఈకేవైసీ లోటుపాట్ల సవరణలు, అర్హులైన వారికి జాబ్‌కార్డుల మంజూరు, కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు చేపట్టాని ఉత్తర్వులు జారీ చేశారు.

తాళ్లూరు మండలంలోని 16 పంచాయతీలకు గాను నాలుగైదు పంచాయతీల్లో మాత్రమే సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఉపాధి గ్రామసభలు జరిగాయి. మిగిలిన గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఉపాధిగ్రామ సభలకు దూరంగా ఉన్నారు. పంచాయతీ కార్యదర్శుల కొరత తీవ్రంగా ఉండి నాలుగైదు పంచాయతీలకు కార్యదర్శులు ఇన్‌చార్జ్‌లు వ్యవహరిస్తుండటంతో ఏపంచాయతీలో పాల్గొనాలో అర్థంకాక మిన్నకుండిపోయారు. తూర్పు గంగవరం కార్యదర్శి సెలవులో ఉండటం, సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామ సభకు రాకపోవటంతో ఏపీవో గ్రామ సభ జరిగినట్లు మమ అనిపించారు.


తూర్పుగంగవరంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలేకుండా నిర్వహించిన ఉపాధి పథకం గ్రామసభ

తాళ్లూరు, కొర్రపాటివారిపాలెం, విఠలాపురం పంచాయతీల్లో ఉపాధి గ్రామ సభలు నిర్వహించలేదు. గ్రామసభలు జరిగినచోట పట్టుమని 25 మందికూడా రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలుచేస్తున్నట్లు ఉపాధి అధికారులు తూతూమంత్రంగా ఉపాధి గ్రామ సభలు నిర్వహించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

దర్శి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పంటలకు తెగుళ్లు, చీడపీడలు సోకుతున్నాయని చెప్పారు. ప్రాథమిక దశలోనే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. సేంద్రియ పంటలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధానాధికారి డాక్టర్ సంధ్యారాణి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్, శాస్త్రవేత్తలు డాక్టర్ వరప్రసాదరావు, డాక్టర్ సుమన్, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ రత్నమంజుల, దర్శి, కనిగిరి, ఒంగోలు, గిద్దలూరు, ఎర్రగొండపాలెం మండలాల వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

విజయవంతంగా సూపర్‌సిక్స్ హామీలు అమలు


డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలిసిన జై మాదిగ సేవా సంఘం ప్రతినిధులు

దొనకొండ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సూపర్‌సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేయటం గర్వించదగ్గ విషయమని జై మాదిగ సేవా సంఘం ఫౌండర్ కొదమల బెంజిమెన్ అన్నారు. జైమాదిగ సేవా సంఘం నేతృత్వంలో రాష్ట్ర పర్యటన చేపట్టినట్టు చెప్పారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో ఎమ్మెల్యేలను, ఇన్‌చార్జ్‌లను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అందులోభాగంగా శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలిసినట్టు చెప్పారు. ప్రజాప్రభుత్వంలో పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, ప్రతి బిడ్డకు తల్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకాలు అందించినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు సందిపోగు రాంబాబు, మండల అధ్యక్షుడు దారా నాగేష్, మురికిపూడి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను పరిశుభ్రంగా ఉంచాలి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కళాశాల ఆవరణను విద్యార్థులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న సూచించారు. జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు.

మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డికి నివాళి

తాళ్లూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తాళ్లూరు మాజీ సర్పంచ్ ఇడమకంటి పెద్దిరెడ్డికి గ్రామస్తులు, శ్రేయోభిలాషులు, కన్నీటి వీడ్కోలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. పెద్దిరెడ్డి మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మృతుని కుమారుడు లక్ష్మిరెడ్డికి ఫోన్‌లో పరామర్శించారు. మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి మృతదేహాన్ని జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్‌ఎంపీపీ ఐ.వెంకటేశ్వరెడ్డి, శ్రీసరస్వతీ విద్యాసంస్థల అధినేత ఏవిరమణారెడ్డి, ఏటీసీ స్కూల్ డైరెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు పి.మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, మాజీ జడ్పీటీసీ ఎల్‌జీ వెంకటేశ్వరరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ వైస్లీ, ఐ.రమణారెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి గుజ్జుల యోగిరెడ్డి, కోట కృష్ణారెడ్డి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


పోలవరంలో లబ్ధిదారుడికి హక్కుపత్రం అందజేస్తున్న ఎంపీడీవో శ్రీదేవి

ముండ్లమూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం అనేక పథకాలు కల్పిస్తుందని ఎంపీడీవో ఎం.శ్రీదేవి అన్నారు. శనివారం మండలంలోని పోలవరం, కెల్లంపల్లి గ్రామాల్లో స్వామిత్ర గ్రామ సభలు జరిగాయి. పోలవరంలో ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామ కంఠంలో నివాసం ఉంటున్న 50 మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలను కల్పించి అందజేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామ కంఠాల్లో ఉంటున్న లబ్ధిదారులకు శాశ్వత అవకాశాలు కల్పించేందుకు హక్కు పత్రాలు మంజూరు చేసినట్టు చెప్పారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు సర్వేకు వచ్చినప్పుడు నివేశన స్థలాల వివరాలు తెలియజేయాలన్నారు.

కెల్లంపల్లిలో జరిగిన గ్రామ సభలో డిప్యూటీ ఎంపీడీవో ఆర్.జనార్దన్ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నంబూరు లీలమ్మ, జమ్ముల గురవయ్య, ఎంపీటీసీ కుంటా యోగేశ్వరి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు బొడ్డు వెంకట కృష్ణారావు, జీవీ గురునాథం, మాజీ సర్పంచ్ నిడమానూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలం ఆక్రమణ

ముండ్లమూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారెళ్ళలో దళితుల శ్మశాన భూమిని అదే గ్రామానికి చెందిన ఆక్రమణదారుడు ఆక్రమించాడు. తన పొలం పక్కనేఉన్న ఈభూమిని రెండు రోజుల క్రితం ఆక్రమించి చదును చేశాడు. విషయం తెలుసుకున్న దళితులు శనివారం ఆ భూమిలో హద్దులు వేశారు. ఈవిషయమై ఇన్‌చార్జ్ వీఆర్వో గురవయ్యను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా తన దృష్టికి రాలేదని తెలిపారు. ఇటీవల కొంత కాలం నుంచి భూములకు విపరీతమైన డిమాండ్ రావటంతో ఆక్రమణదారుల కన్ను వాగులు, వంకలు, శ్మశానాలపై పడింది. అందులో భాగంగా మారెళ్ళలో కూడా దళితుల శ్మశానం ఆక్రమణకు గురైంది.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ నాయకుడు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. లేబర్‌కోడ్ల అమలుకు మోదీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంపై శనివారం నిరసన వ్యక్తం చేశారు. సీఎస్‌పురం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జీవో కాపీలను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చర్యలను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఊసా రాజ్యలక్ష్మి, బక్క ఏసురత్నం, బి.జాకబ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పామూరులోని మమ్మీడాడి సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.మాల్యాద్రి, బి.నాగేశ్వరరావు, పి.శ్రీనివాసులు, తదితరులు పసాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

ఒంగోలు(విద్య), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని మరింత మెరుగైన బోధన అందించాలని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ఒంగోలులోని డీఆర్ఆర్ మునిసిపల్ హైస్కూలులో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి టీచర్ తమ హ్యాండ్‌బుక్‌తో సమావేశానికి హాజరుకావాలన్నారు. సమావేశానికి హ్యాండ్‌బుక్ తీసుకురానివారిపై డీఈవో అసహనం వ్యక్తం చేశారు.



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : ఎస్పీ

బాపట్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : రౌడీషీటర్‌లు, పాతనేరస్తులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. నేరనియంత్రణకు తీసుకునే చర్యలలో భాగంగా శనివారం జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్‌ల పరిధిలో రౌడీషీటర్‌లు, పాతనేరస్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరప్రవృత్తిని విడనాడి సత్‌ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అవసరమైతే పీడీయాక్ట్ అమలు చేయటానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రత పరిరక్షణ, నేరనియంత్రణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిస్సహాయకులుగా

ప్రభుత్వ వైద్యశాలల్లో రోగి సహాయకులకు తప్పని బాధలు



గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు

1 కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం 1 రాత్రిళ్లు పరిస్థితి మరింత దయనీయం 1 ఆసుపత్రుల్లో ఎక్కడా కనిపించని వెయిటింగ్ హాల్స్ 1 నేలపైనే భోజనం, వార్డులో రోగి పక్కన కిందనే పడక 1 తిరగని ఫ్యాన్లు, దోమల బెడద.. తప్పని పాట్లు

ఆంధ్రజ్యోతి విజిట్‌లో కళ్లకు కట్టిన సహాయకుల నిస్సహాయత

ఉన్న రోగానికి వైద్యం కోసం వెళ్తే.. కొత్త రోగం వచ్చిందని .. గతంలో సర్కార్ దావఖానాలకు వెళ్లిన రోగులు, వారి వెంట వెళ్లిన సహాయకులు అక్కడి వసతులు చూసి.. చెప్పుకునే వారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. వైద్యా నికి ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయి. ఆసుపత్రుల్లో వసతు లకు, వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులూ బాగానే వస్తున్నాయి. వైద్యులు, సిబ్బంది కూడా సరిపడానే ఉంటు న్నారు. దీంతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి రోగుల సంఖ్య కూడా పెరిగింది. అయితే వీరి వెంట వచ్చే సహాయకుల బాధలు మాత్రం ఇక్కడ వర్ణనాతీతంగా ఉన్నాయి. అత్యవసర చికిత్సల సమయంలో రోగులు, ప్రసవానికి వచ్చే గర్భిణుల వెంట బంధువులు, కుటుంబ సభ్యులు వస్తుంటారు. పరిస్థితిని బట్టి.. రోగితో పాటు వార్డుల్లో వారు కూడా కొన్ని రోజులు ఉండాల్సి వస్తుంది. ఈ సమయంలో ఆసుపత్రుల్లో ఎలాంటి వసతులు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. వెయింట్ హాల్స్ ఏ ఆసుపత్రిలోనూ కనిపించడం లేదు. వార్డుల్లో ఇన్‌పేషంట్ వద్ద ఒకరిద్దరిని మాత్రమే సహాయంగా ఆసు పత్రి సిబ్బంది అనుమతిస్తున్నారు. వీరు రాత్రుళ్లు.. అక్కడే ఖాళీగా ఉండే రోగి బెడ్‌పైన, లేదా రోగి బెడ్ కింద నేలపై తమతో తెచ్చుకున్న చాపవేసుకుని పడుకుంటున్నారు. వారు భోజనం చేసేందుకు కనీస ఏర్పాట్లు కూడా లేవు. దీంతో నేలపై కూర్చుని భోజనం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల వరండాల్లో కనీసం ఫ్యాన్లు కూడా లేక దోమలతో కుట్టించుకుంటూ.. తమ వారి కోసం భరిస్తూ వేచి ఉంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జీజీహెచ్, ఏరియా వైద్యశాలలు, వంద పడకల ఆసుపత్రులను ఆంధ్రజ్యోతి పరిశీలించినప్పుడు.. రోగుల సహాయకుల నిస్సహా యత స్పష్టంగా కనిపించింది. తమ వాళ్ల వైద్యం కోసం వచ్చి.. తా ము రోగాల బారిన పడేలా ఉన్నామని కొందరు చెబుతు న్నారు. ప్రభుత్వం స్పందించి హాస్పటల్స్‌లో వేచి ఉండేందుకు కనీస వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

- గుంటూరు, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు



నరసరావుపేట ఏరియా వైద్యశాలలో చలికి సర్దుకు పోతున్న రోగి, బంధువు



వేమూరు : కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగి పక్కనే కూర్చున్న సహాయకురాలు



చీరాల : గర్భిణుల వార్డు వద్ద దోమల్లో నేలపై పడుకున్న అటెండర్స్



రేపల్లె : ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు పొందుతున్న రోగులు

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

1 కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకతతో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మద్దతు ధరతో ధాన్యం సేకరించడానికి రంగం సిద్ధం చేశామన్నారు. గ్రేడ్-ఏ క్వింటాల్ ధాన్యం రూ.2,389, సాధారణ రకం రూ.2,369గా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. గతేడాది కన్నా.. క్వింటాల్‌కు రూ.69 ధర పెరిగిందన్నారు. జిల్లాలో 2,91,109 ఎకరాల్లో 1,66,553 మంది రైతులు వరి సాగు చేశారని చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 2 లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణకు ప్రభుత్వం అనుమతులిచ్చిందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఆన్‌లైన్ ద్వారా మిల్లులు, రైతులను అనుసంధానిస్తున్నట్లు చెప్పారు. 117 కొనుగోలు కేంద్రాలను ఆర్‌ఎస్కేలలో ఇప్పటికే ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. బంగాళాఖాతంలో అల్ప పీడనం నేపథ్యంలో సోమవారం వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. ధాన్యం పాడవ్వకుండా టార్పాలిన్ పట్టాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రైస్ మిల్లుల నుంచి బ్యాంక్ పూచీకత్తుతో ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ భావన వశిష్ట

స్లాట్ బుకింగ్ ఇలా..

ఆర్‌ఎస్కేల్లో పేర్లు నమోదు కాగానే.. రైతుకు టోకెన్ ఇస్తారని జేసీ భావన వశిష్ఠ తెలిపారు. ఏ తేదీన ధాన్యం తీసుకురావాలో.. రైతు ఫోన్‌కు సమాచారం వెళ్తుంద న్నారు. 73373 59375 వాట్సాప్ నంబరుకు హాయ్ మెస్సేజ్ చేస్తే.. స్లాట్ బుక్ చేస్తారన్నారు. 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏ ప్రాంతంలోనైనా ధాన్యం అమ్ముకోవచ్చని జేసీ చెప్పారు. రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రతి వాహనానికి జీపీఎస్ తప్పనిసరన్నారు. సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు 1967, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 77028 06804 నంబరుకు అందుబాటులో ఉంటాయన్నారు.

తీర్మానాలతో సరి..

ఫలితాలపై సమీక్షేది

1 మొక్కుబడి తంతుగా జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు
1 కీలకమైన ఏటీఆర్ విషయంలో నిర్లక్ష్యం
1 డీఆర్సీకి ముందు హడావిడిగా రిపోర్టులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి):

డీఆర్సీ(జిల్లా అభివృద్ధి మండలి) సమావేశం అనేది అత్యంత కీలకమైంది. ఆరు నెలలకోసారి ఇన్‌చార్జి మంత్రి సారథ్యంలో జరిగే డీఆర్సీనే జిల్లా అభివృద్ధి పనుల విషయంలో దిశానిర్దేశం చేయనుంది. ఇంతటి కీలకమైన డీఆర్సీకి ఏటీఆర్ (యాక్షన్ టేకెన్ రిపోర్టు)అనేది ఆ సమావేశాల పనితీరుకు అద్దం పట్టేదిగా ఉంటుంది. డీఆర్సీలో లేవనెత్తిన, చర్చ కు వచ్చిన పలు అంశాలు, సమస్యలు పరిష్కారం అయ్యాయా లేదా అనే విషయాలను ఏటీఆర్‌లో సద రు విభాగాలు పొందుపరిచి తర్వాత డీఆర్సీ సమావేశాల నాటికి ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచాలి. కానీ ఇదంతా కూడా మొక్కుబడి తంతుగా జరుగుతుండే.. ఎక్కడా చిత్తశుద్ధి కనబడడం లేదు. ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు మూడు డీఆర్సీలు జరిగాయి. మరో వారం రోజుల్లో నాల్గోది జరగనుంది. ఆయా విభాగాల నుంచి ఏటీఆర్‌లను ప్రణాళికా విభాగం ఫైలింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ,తొలి రెండు డీఆర్సీల ఏటీఆర్‌ల రికార్డులే లేవని సదరు విభాగం చెప్పడం, డీఆర్సీ సమావేశాలపై ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

ఏటీఆర్ లేదట...

డీఆర్సీకి ముందు ఏటీఆర్‌ను ఆయా విభాగాలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తాన్ని ప్రణాళికా విభాగం సమన్వయం చేసుకోవాలి. తొలి రెండు డీఆర్సీలకు సంబంధించిన ఏటీఆర్‌లే లేవని సదరు విభాగం వద్ద నుంచి సమాధానం రావడం విస్తుగొలిపేదిలా ఉంది. ఈ వారంలోనే నాలుగో డీఆర్సీ జరగనుంది. గత సమావేశాల్లో చర్చకు వచ్చిన అంశాలపై ఏటీఆర్‌ను త్వరలో జరగబోయే సమీక్షల్లో సమర్పించాల్సి ఉంటుంది.

మధ్యలో సమీక్షలేవీ..

డీఆర్సీ అనంతరం అందులో లేవనెత్తిన సమస్యల పరిష్కార పురోగతిపై ఆయా విభాగాల అధికారులతో సమీక్ష జరిపితే మెరుగైన ఫలితాలు ఉంటాయి. కానీ దీనికి ఆస్కారం లేకుండా తదుపరి డీఆర్సీ తేదీ ప్రకటించగానే హడావిడిగా ఏటీఆర్‌లు తయారు చేసి ప్రజాప్రతినిధులకు చదివి వినిపిస్తున్నారు. మే 21న మూడో డీఆర్సీ జరిగింది. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎలాంటి కసరత్తు జరిగిందనేదానిపై.. ఇప్పటి వరకు సమీక్ష జరగలేదు.



గతేడాది నవంబరులో నిర్వహించిన తొలి డీఆర్సీ సమావేశం (ఫైల్ ఫొటో)

చర్చించడం....వదిలేయడం

బర్లీ పొగాకు సాగు విస్తీర్ణంపై గత డీఆర్సీల్లో విస్తృతంగా చర్చ జరిగింది. కొనుగోలుకు కంపెనీలు ముందుకొస్తాయని ఏటీఆర్‌లో చెప్పారు. క్షేత్రస్థాయిలో జరిగిందేంటో అందరికీ తెలుసు. క్షేత్రస్థాయి వాస్తవాలతో సంబంధం లేకుండా డీఆర్సీలో చర్చించి వదిలేయడం, తర్వాత సమావేశాల నాటికి మొక్కుబడిగా ఏటీఆర్‌లు సమర్పించడం ఇదీ జరుగుతున్న తంతు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్వా సాగుపై గత డీఆర్సీల్లో చర్చకు వచ్చింది. రెవెన్యూ మంత్రి అనగాని దీనిపై స్పందించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓ విధంగా ఏటీఆర్ సమర్పించమన్నట్లే. ఇది కూడా బుట్టదాఖలే. కాలువ పూడికతీత పనుల్లో అంకెల వల్లెవేతకే యంత్రాంగం పరిమితమైంది. నిధుల కొరత ఉందనే అంశాన్ని కూడా ఏటీఆర్‌లో పొందుపరచలేని నిస్తేజంలో ఆయా విభాగాలు ఉన్నాయి. ఈ నిర్లక్ష్యం ఫలితమే మొన్నటి మొంథా తుఫాన్ ధాటికి కాలువలు ఉప్పొంగి పంటచేలను కబళించి రైతులకు నష్టాన్ని మరింతగా మిగిల్చాయి. ఇవి ఉదాహరణలు మాత్రమే. దాదాపుగా డీఆర్సీని ఓ మొక్కుబడి సమీక్షగా మార్చారు. నేతల మెప్పు కోసం అన్ని పనులు చేసినట్లు ఏటీఆర్‌లు ఇవ్వడం తప్పితే అందులో 50 శాతం కూడా నిజాలు ఉండడం లేదు. డీఆర్సీకి గుండెకాయ వంటి ఏటీఆర్ ఫైలింగ్ లేదనే జవాబు వ్యవస్థల వద్దనుంచి రావడమే వీటన్నింటికి నిరూపణగా కన బడుతోంది.

ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా సూర్యలంక

1 ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బాలాజి

బాపట్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా సూర్యలంకను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి తెలిపారు. సూర్యలంక సముద్ర తీరంలోని హరితా బీచ్ రిసార్ట్స్‌ను శనివారం ఆయన సందర్శించారు. వసతి సదుపాయాలు, పర్యాటకులకు అందిస్తున్న సేవలను అధికారులు ఆయనకు వివరించారు. సౌకర్యాల విస్తరణ, భద్రత మెరుగుదల, పర్యాటకుల ఆకర్షణకు ప్రత్యేక ప్యాకేజీల రూపకల్పనపై దృష్టి పెట్టాలని చైర్మన్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా తీరానికి వస్తున్న కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కారును టోల్‌గేట్ వద్ద ఆపివేశారు. టోల్ చార్జి చెల్లించాలని అడగటంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. దీనిపై కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంచాయతీ సిబ్బంది టోల్ వసూలుపై వివరాలు ఇవ్వాలని అధికారులను ఆయన కోరారు.



సూర్యలంక హరితాబీచ్ రిసార్ట్స్‌లో పర్యటిస్తున్న ఏపీటూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజి

ఆయిల్ పామ్‌తో ఆర్థిక భరోసా

1 మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఏలూరి 1 ఫ్యాక్టరీ నిర్మాణానికి వినతి

మార్టూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఆయిల్ పామ్ సాగు లాభదాయకంగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కోనంకి, ఇసుక దర్శి గ్రామాల మధ్య ఉప్పలపాటి చక్రపాణికి చెందిన వ్యవసాయ పొలంలో ఉద్యానశాఖ సహకారంతో ఆయిల్ పామ్ మొక్కలను అధికారులు, నాయకులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే సాంబశివరావు నాటారు. పర్చూరు నియోజకవర్గ చరిత్రలోనే తొలిసారిగా ఆ యిల్ పామ్ పంట సాగుకు రైతులతో కలిసి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఉద్యానశాఖాధికారి ఖలీల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ మార్టూరు ప్రాంతం లో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. తద్వారా ఈ ప్రాంతంలో పంట సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. రైతులకు స్థిర ఆదాయం పెరగడానికి దోహద పడుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఉచిత మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్‌పై భారీ సబ్సిడీలు, కొనుగోలు హామీ వంటి ప్రయోజనాలను కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం ఉచితంగా మొక్కలను సరఫరా చేస్తుందన్నారు. మార్టూరు మండల రైతులు పంట సాగుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఉద్యానశాఖ అధికారి హనుమంత నాయక్ మాట్లాడుతూ పామాయిల్‌కు మార్కెట్‌లో భారీ డిమాండు ఉందన్నారు. మండలంలో ఇప్పటికి 150 ఎకరాల్లో రైతులు పంట సాగుపై ఆసక్తిగా ఉన్నారన్నారు. పంట సాగు చేసే రైతులకు ఉద్యానశాఖ సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లవన్న, తహసీల్దారు టి.ప్రశాంతి, అజంతా సోయ లిమిటెడ్ మేనేజరు బాషా, వ్యవసాయ అధికారి లావణ్య, పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ పామ్ మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే ఏలూరితో అధికారులు,నాయకులు

విద్యుత్ బిల్లులపై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చీరాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): యానాది కాలనీ వాసుల విద్యుత్ బిల్లుల సమస్యలు పరిష్క రించనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. కొంత కాలంగా చీరాల మునిసిపాలిటీ 33వ వార్డు లోని వడ్డే పుల్లయ్య యానాది కాలనీ వాసులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు కావడం లేదు. దీంతో వారి సమస్యలు వెలుగులోకి తెస్తూ.. ఆంధ్రజ్యోతిలో గుండె గుబిల్లు శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఏఈ శంకర్ ఇతర సిబ్బందితో శనివారం కాలనీలో విచారణ చేపట్టారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా డిమాండ్ నోటీసు లతో పాటు పథకాలకు అవసరమైన ఆధారాలు సేకరించారు. వెంటనే సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్థులకు చెప్పడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.



విద్యుత్ బిల్లులపై విచారణ చేపట్టిన అధికారులు

అవీ..ఇవీ..

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మార్టూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో ఆర్.లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఏడు ప్రాథమిక సహకార సంఘాలు, 12 రైతు సేవా కేంద్రాలకు 324 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేశామన్నారు. రైతులు వేసిన పంట పొలాలు విస్తీర్ణం ఆధారంగా యూరియాను వారికి సరఫరా చేస్తున్నామన్నారు.

మహిళా భక్తురాలిపై మరో మహిళ శూలంతో దాడి

● ఈసూబ్‌నగర్‌లో ఘటన.. కేసు నమోదు

ఈపూరుపాలెం(చీరాల), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఒక మహిళపై మరో మహిళ శూలంతో దాడిచేసిన ఘటన ఈపూరుపాలెం పంచాయతీ ఈసూబ్‌నగర్‌లో చోటుచేసుకొంది. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన హైమావతి మరో వర్గానికి చెందిన గండి వెంకటేశ్వర్లు, పున్నమ్మలు గ్రామంలో పక్కపక్కన అమ్మవారి ఆలయాలను నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో వీరి మధ్య కొంతకాలంగా వివాదాలున్నాయి. ఇదిలా ఉంటే శుక్రవారం రాత్రి పున్నమ్మ తనపై అమ్మవారు పూనినట్లు ప్రవర్తిస్తూ త్రిశూలంతో హైమావతిపై దాడి చేశారు. దీంతో హైమావతి చేతికి రక్త గాయమైంది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని 12 గొర్రెలు మృతి

● మరో మూడింటికి తీవ్ర గాయాలు


ప్రాణాలు కోల్పోయిన గొర్రెలు

విజయనగర్‌కాలనీ (చీరాల), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వాడరేవు - పిడుగురాళ్ల నూతన జాతీయ రహదారి విజయనగర్‌కాలనీ వద్ద శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసు కొంది. వాడరేవు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు నూతన జాతీయ రహదారిలో గుర్తు తెలియని కారు వేగంగా వెళుతోంది. అదేసమయంలో పర్చూరు మేతకు వెళ్లిన గొర్రెల మంద చీరాల మండలం గవినివారిపాలేనికి వస్తున్నాయి. ఈ క్రమంలో కారువేగంగా మందలోకి దూసుకుపోవడంతో 12 జీవాలు అక్కడికక్కడే మృతిచెందాయి. మరో మూడు జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. దీంతో మంద కాపరి వాటిని పశువైద్యశాలకు తరలించారు. అయితే అధిక సంఖ్యలో జీవాలు మృతిచెందడంతో రహదారి రక్తసిక్తమైంది.

ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఆటో


ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఆటో

చినగంజాం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎస్ ఆర్టీసీ బస్సును ఆటో ఢీ కొట్టిన ఘటన మండలంలోని కడవకుదురు గ్రామంలోని కెనరా బ్యాంకు సమీపంలోని మలుపులో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు చీరాల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఒంగోలు నుండి చీరాల వెళుతోంది.. కడవకుదురు గ్రామానికి చెందిన ఆటో కడవకుదురులో ఇద్దరు మహిళా ప్రయాణికులను ఎక్కించుకొని చినగంజాం వెళుతోంది. ఈ క్రమంలో గ్రామంలోని కెనరా బ్యాంకు సమీపంలోని ఆర్అండ్‌బీ రహదారి మలుపులో ఆటోఅదుపు తప్పి ఒక పక్కకి వరిగి వస్తూ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొని బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఆటోడ్రైవర్‌కు ఆటోలోని మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటనా స్థలాన్ని చినగంజాం పోలీసులు పరిశీలించారు. ఆర్అండ్‌బీ రహదారిపై రాకపోకలకు అడ్డుగా ఉన్న వాహనాలను పోలీసులు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తుల మృతి


ఘటనా స్థలంలో రోడ్డుపై పడి ఉన్న మృతదేహం, బైకు

అద్దంకిటౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన నామ్‌రోడ్డు వెంబడి మండలంలోని వెంపరాల గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకొంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అద్దంకికి చెందిన దాసరి నరసయ్య (57), వెంపరాల గ్రామానికి చెందిన జి.శ్రీనివాసరావు(56)లు ద్విచక్ర వాహనంపై అద్దంకి వైపు వస్తున్నారు. ఇదే సమయంలో హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న కారు వీరి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకు ఉన్న దాసరి నరసయ్య అక్కడికక్కడే మృతిచెందగా, జి.శ్రీనివాసరావు(56)కు తీవ్రగాయాలయ్యాయి. ఆయన్ను చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై నరసయ్య భార్య కోటేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి యోగా పోటీలు



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

చందలూరులో విస్తృత ఏర్పాట్లు

పంగులూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ యోగా పోటీలు నిర్వహించనున్నారు. ఆదివారం నుంచి మూడురోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుండి అండర్ - 14, 17, 19 విభాగాలలో జరిగే బాలబాలికల యోగాసన పోటీలలో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించనున్నారు. ఈ పోటీలు ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని ప్రతిమ తెలిపారు. ట్రెడిషనల్, ఆర్టిస్టిక్, రిథమిక్ ఈవెంట్లలో బాలబాలికలకు వేర్వేరుగా యోగాసన పోటీలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొట్టమొదటిగా రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు నిర్వహించనునట్లు పేర్కొన్నారు. శ్యాప్ అనుమతితో జరుగుతున్న ఈ పోటీలను గ్రామస్థులు, సహ వ్యాయామోపాధ్యాయుల సహకరించాలని, కమిటి ఛైర్మన్ సీఆహెచ్ గిరిజ, సెక్రటరీ కొండా ప్రతిమ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

నేటి నుంచి చందలూరు వేదికగా జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి పాల్గొనే బాల, బాలికల వివరాలను ఎస్‌జీఎఫ్. జిల్లా కార్యదర్శి కొండా ప్రతిమ వివరించారు. అండర్ -17 బాలుర విభాగంలో ట్రెడిషనల్ యోగా పోటీలో డి.నవీన్ (ఉప్పలపాడు), ఆర్టిస్టిక్ సోలో పోటీలో టి.కార్తీక్ (పలుకూరు), ఆర్టిస్టిక్ పెయర్‌లో ఆర్.దిలీప్ (బాలాజీనగర్), డి.ప్రణీత్‌కుమార్(మోటుమాల), రిథమిక్ పెయర్‌లో పి.మిల్టన్, సి.హెచ్.మహేష్ (బాలాజీనగర్) పాల్గొననున్నారు.

అండర్ - 14 బాలుర విభాగంలో ట్రెడిషనల్ పోటీలో ఎం.వెంకటేష్ (చంద లూరు), ఆర్టిస్టిక్ సోలో పోటీలో ఎం.వెంకటేష్ (చందలూరు), ఆర్టిస్టిక్ పెయర్‌లో బి.మోక్షిత్, పి.నవదీప్ (పలుకూరు), రిథమిక్ పెయర్‌లో పి.చందు బాబు, ఆర్.ధనిష్ (బాలజీనగర్) పాల్గొన నున్నారు.

అండర్ - 17 బాలికల విభాగంలో

అండర్ - 17 బాలికల విభాగంలో ట్రెడిషనల్ పోటీలో ఎ.లిఖిత, ఆర్టిస్టిక్ సోలో పోటీలో ఎన్.భవ్య, ఆర్టిస్టిక్ పెయర్‌లో ఎన్.రత్న కుమారి, ఎన్.భవ్యశ్రీ, రిథమిక్ పోటీలో ఎ.లిఖిత, ఎన్.భవ్యశ్రీ (చందలూరు) పాల్గొననున్నారు.

అండర్ - 14 విభాగంలో ట్రెడిషనల్, ఆర్టిస్టిక్ సోలో యోగా పోటీలలో ఎస్.శ్రుతి, ఆర్టిస్టిక్ పెయర్ పోటీలలో ఎస్.శ్రుతి, రిథమిక్ పోటీలలో వి.అమూల్య, కె.హెప్సిబ (చందలూరు) బాలికలు పాల్గొననున్నట్లు ఎస్‌జీఎఫ్. జిల్లా కార్యదర్శి ప్రతిమ తెలిపారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు భవిష్యత్తు పట్ల తపన ఉండాలని, ఉద్యోగానికి సరిపడా నైపుణ్యాలను పెంచుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ సిల్క్ డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానికంగా శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభావేదికపై స్కిల్ డెవెలెప్‌మెంట్ అధికారి డీఎస్‌వో మాధవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జాబ్‌మేళాకు విచ్చేసిన యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల నైపుణ్యాలు పెరిగే విధంగా విద్యాసంస్థలు బోధన చేయాలన్నారు. జీవితంలో ఉన్నతస్థాయికి చేరేవిధంగా విద్యార్థులు ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో 20 లక్షలు మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించాలని మంత్రి లోకేష్ కృషి చే స్తు న్నార న్నారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ లవన్న మాట్లాడుతూ చదువు పూర్తయిన విద్యార్థులు జీతంతో సంబంధం లేకుండా తొలత ఉద్యోగంలో చేరాలన్నారు. అనంతరం కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎద గాలన్నారు. శ్రీహర్షిణి విద్యాసంస్థల డైరెక్టర్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ తమ స్కూల్‌లో ఏర్పాటుచేసిన జాబ్‌మేళాకు 17 కంపెనీలు వచ్చాయన్నారు విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు, వారికి ఉద్యోగాన్వేషణలో శ్రీహర్షిణి స్కూల్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ రాజరావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, హారిక తదితరులు పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగులైన యువతీ యువకులుతో పాటు,వారి తల్లిదండ్రులు కూడా హాజరుకావడం విశేషం.

122 మంది ఉద్యోగాలకు ఎంపిక

మెగా జాబ్‌మేళాలో ఐటీ, మార్కెటింగ్, హెల్త్‌కేర్, సేల్స్, మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ తదితర విభాగాల్లో 17 జాతీయ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కంపెనీలకు 320 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 122 మందికి ఉద్యోగాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు తెలిపారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అధికారులు

సంతమాగులూరు నవంబర్ 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ఎనుబర్ల యలమంద అధ్యక్షతన ఎంపీడీవో జ్యోతిర్మయి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యేందుకు విముఖత చూపారు. ఉదయం 11 గంటలకు సమావేశం మొదలు కావాల్సి ఉండగా ఒంటిగంట వరకు కూడా సభ్యులు రాక కోరం లేకపోవడంతో అధికారులు ఎదురు చూడాల్సి వచ్చింది. మధ్యాహ్నం తర్వాత 16 మంది ఎంపీటీసీ సభ్యులుకు గాను ఆరుగురు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం ఉన్నందున సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలకు గ్రామాలలో సముచిత స్థానం లేదని, నాలుగు ఏళ్లుగా జీతాలు లేవని చవిటిపాలెం ఎంపీటీసీ మందలపు రాదయ్యా ఆవేదనను వ్యక్తం చేశారు. ఎంపీడీవో జ్యోతిర్మయి స్పందిస్తూ ఎంపీటీసీల జీతాలు తాము అప్లోడ్ చేశామని ఇది రాష్ట్రవ్యాప్త సమస్య అని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వై యలమంద, ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, తహసీల్దార్ కే రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ


రామకూరులో విశేష అలంకరణలో ఆంజనేయస్వామి

పంగులూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బైటమంజులూరు గ్రామంలో ఆదివారం ఉదయం 9.34 గంటలకు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్ని ధాన్యం, రత్నన్యాసము, ధాతున్యాసం, బీజ న్యాసం శాస్త్రోక్తంగా నిర్వహించి అనంతరం నిర్ణీత దివ్యముహూర్తంలో యంత్రస్థాపన నిర్వహించారు. ప్రతిష్ఠాచార్యులు దివి తిరుమల సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహక కమిటి సభ్యులు చక్రవరం చినఅంజంరాజు కోరారు.

వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పంగులూరు : మండలంలోని రామకూరు గ్రామంలోని రావిచెట్టు వీరాంజనేయస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ముగిసిన సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు నరశింహరావు ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, మన్యుసూక్త అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి సమయంలో అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

స్వామిత్వ ద్వారా కుటుంబ ఆస్తికి రక్షణ


మాట్లాడుతున్న ఎంపీడీవో స్వరూపారాణి

పంగులూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్వామిత్వ సర్వే ద్వారా గ్రామంలోని నివాస గృహాలు, ఇంటి స్థలాల హద్దులకు సంబందించి హక్కు ధృవీకరణ పత్రం పొందే అవకాశం ఉందని ఎంపీడీవో కే.స్వరూపారాణి అన్నారు. మండలంలోని కశ్యాపురం గ్రామ పంచాయితీ పరిధిలో శనివారం స్వామిత్వ సర్వేలో గుర్తించిన నివాస ఆవాసాలు, స్థలాలకు సంబంధించిన హద్దుల ధృవీకరణ నిర్ధారణపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల వెంకటరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్, కార్యదర్శి చెంచులక్ష్మి, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాముకాటుకు రైతు మృతి


సురభిశృతి (ఫైల్)

కొత్తపాలెం(పర్చూరు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పాముకాటుకు గురై చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన ఘటన శనివారం పర్చూరు మండల పరిధిలోని చెరుకూరు శివారులోని కొత్తపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సురభి శృతి(35) శుక్రవారం పొలంలో పనులు చేసుకుంటున్నాడు. తరుణంలో పాముకాటుకు గురయ్యాడు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి సంతాపం...

టీడీపీలో సీనియర్ నాయకుడిగా ఉన్న సురభి శృతి మృతి చెందటం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు శ్రావణి ఎంపిక


శ్రావణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెం(చీరాల), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి కబడ్డీ. వాలీ బాల్ పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయురాలు జరుబుల శ్రావణి ఎంపికయ్యారు. ప్రస్తుతం వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆమె ఈ నెల 20, 21 తేదీలలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలలో పాల్గొని సత్తాచాటారు. ఈ నేపథ్యంలో శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సరోజని, ఇతర ఉపాధ్యాయులు అభినందన సభ నిర్వహించారు.

ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండ

● రూ.10 లక్షలు మంజూరు పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే


రూ.10 లక్షల మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

దేశాయిపేట (చీరాల), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య చెప్పారు. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ అనుమల్లిపేటకు చెందిన టీడీపీ కార్యకర్త బొడ్డు మోహన్‌రావు ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందారు. ఈక్రమంలో ఎమ్మెల్యే చొరవతో పార్టీ సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షలు, ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.5 లక్షలు మొత్తం రూ.10 లక్షల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట పలువురు కూటమి నేతలు ఉన్నారు.

లూథరన్ చర్చి శత వార్షిక వేడుక

● చెన్నుంబొట్ల ఆగ్రహారంలో ప్రత్యేక ప్రార్థనలు


సుందరంగా అలంకరించిన సెయింట్ పాల్ లూథరన్ చర్చి

చెన్నుంబొట్ల ఆగ్రహారం (పర్చూ రు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలం చెన్నుంబొట్ల ఆగ్రహారంలోని సెయింట్ పాల్ లూథరన్ చర్చి శతవార్షిక వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వ హించారు. బ్రిటీష్ కాలంలో 1925లో ఏర్పాటు చేసిన చర్చికి వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా క్రైస్తవులు వైభవంగా శత వార్షిక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిని విద్యుత్ దీపాలతో సుందరం గా అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల పరిశీలన

మార్టూరు, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ద్రోణాదుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఎంఈవో వస్రమ్‌నాయక్ వలపర్ల కాంప్లెక్స్‌కు ఎంఈవో కే.ప్రేమలతలు పరిశీలించారు. కోలలపూడి కాంప్లెక్స్‌కు బి.చలపతి, మార్టూరు కాంప్లెక్స్‌కు ఏ.శ్రీనివాసరావులు నోడల్ అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు సంబందిత కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడానికి తప్పనిసరిగా ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రానున్న రోజులలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు గ్రేడింగ్ పాయింట్లు ఇవ్వనున్నందున ప్రతి ఉపాధ్యాయుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల మేరకు విద్యాబోధన చేయాలన్నారు. కార్యక్రమాలలో సీఆర్‌పీలు రమేష్, రామారావు, శ్రీనివాసరావు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాడరేవులో బీజేపీ ఆత్మనిర్భర్

● ఇంటింటా కరపత్రాల పంపిణీ


అవగాహన కల్పిస్తున్న బీజేపీ నేతలు

వాడరేవు(చీరాల), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని వాడరేవు గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి బీజేపీ విధివిధానాలుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మువ్వల వెంకట రమణారావు, భరణీ, శ్రీనివాసరెడ్డి, మనోహర్ రెడ్డి, రఘునాథ్, సుబ్బారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తం పునరుద్ధరణకు అవకాశం


వీవోఏలతో మాట్లాడుతున్న డీపీఎం(ఐబీ) రవికుమార్

పంగులూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అభయహస్తం పెన్షన్ మధ్యలో నిలిచిపోయిన వారు తిరిగి పొందే అవకాశం ఉందని, పించన్ ఆగిపోయిన వారు తగిన పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని ఏపీఎం టి.థామస్ తెలిపారు. వెలుగు కార్యాలయంలో శనివారం వీవోఏల సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీపీఎం (ఐ.బి) కె.రవికుమార్ మాట్లాడుతూ సీఐఎఫ్ ట్రాకింగ్, వీపీఆర్‌పీ గురించి వివరించడంతో పాటు మొబైల్ బుక్‌కీపింగ్‌పై సమీక్షించారు. కార్యక్రమంలో ఏపీఎం కోటేశ్వరరావు, సీసీలు సురేష్, చంద్రశేఖర్, ఎల్‌సీ భాస్కర్, పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్‌కు రిమాండ్

మద్దిపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నింది తుడికి జిల్లా కోర్టు రిమాండ్ విధించినట్లు మద్దిపాడు ఎస్ఐ వెంకటసూర్య తెలిపారు. బూరేపల్లి పునరావాసకాలనీలో నివాసం ఉండే రావిపాటి వెంకటరత్నం మెడలోని బంగారుగొలుసును అదేగ్రామానికి చెందిన అచ్చి వినోద్ లాక్కొని పరారయ్యాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్య లు చేపట్టి శనివారం ఉదయం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజ రుపరిచారు. దీంతో కోర్టు అతడికి 14 రోజుల రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలి పారు. నిందితుడి వద్ద నుంచి మూడు సవర్ల బంగారు గొలుసుతో పాటు ద్విచ క్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

దశలవారీగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం

● ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి



మాట్లాడుతున్న ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి

మేదరమెట్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ప్లాస్టిక్ వినియోగాన్ని దశలవారీగా తగ్గించాలని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి తెలిపారు. శనివారం కొరిశపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ప్రసన్నకుమారి అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ సభ్యుడు తుల్లూరి వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో పారిశుధ్య సమస్యపై పంచాయతీ కార్యర్శులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని కోరారు. తుఫాన్ వలన పంట నష్టపోయిన రైతులకు వ్యవసాయశాఖ అధికారులు నమోదు చేసుకున్న జాబితాను ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులకు గౌరవవేతనం 13 నెలలకు మాత్రమే వచ్చిందని, బకాయి ఉన్న గౌరవ వేతనాన్ని చెల్లించాలని పలువురు ఎంపీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రహాస్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యాపార భాగస్వాములు కావాలి
బాపట్ల జిల్లాలో తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. మంచి అవకాశం కొల్పోకండి
RSJ Inspection Service Ltd.
: Contact :
+91 85959 24917
+91 88006 29648



గుంటూరు : కీర్తన
గుంటూరు : బాలీవుడ్
గుంటూరు : ఫోనిక్స్‌మాల్ (మైత్రి)
గుంటూరు : వి ప్లాటినో
గుంటూరు : జె.ఎల్.ఈ.సినిమాస్
ఒంగోలు : గోపి
ఒంగోలు : రవిప్రియమాల్
తెనాలి : సంగమేశ్వర
నరసరావుపేట : గీతామల్టీప్లెక్స్
చీరాల : సురేష్‌మహల్
రేపల్లె : రాజ్యలక్ష్మీ
మంగళగిరి : అన్నపూర్ణ
ఉండవల్లి : రామకృష్ణ
బాపట్ల : విజయకృష్ణ
పొన్నూరు : శ్రీలక్ష్మీ
పిడుగురాళ్ళ : అశ్విని
సత్తెనపల్లి : సాయికృష్ణ
వినుకొండ : కీర్తిడీలక్స్
మాచర్ల : వెంకటేశ్వర
అద్దంకి : మిని VNS
Vamsi Nandipati Entertaiment LLP release

ఆంధ్రజ్యోతి



సోమశిలకు 12,407 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అనంతసాగరం నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి 12,407 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగింది. డ్యాంలో 74.952 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఉత్తర కాలువకు 300, క్రస్ట్‌గేటు, పవర్ టన్నల్ నుంచి డెల్టాకు 7,650, కండలేరుకు 750 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

ఇన్‌చార్జి డీపీవోగా వసుమతి

నెల్లూరు (జడ్పీ) : జిల్లా పంచాయతీ ఇన్‌చార్జి అధికారి బాధ్యతలను నెల్లూరు డివిజన్ డీడీవో వసుమతికి అప్పగిస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. డీపీవోగా ఉన్న శ్రీధర్‌రెడ్డి సీఈవోగా బదిలీ కావడంతో ఆమెకు బాధ్యతలు అప్పగించారు.

ఎండ-వాన

- రోజంతా ఇంతే..!

నెల్లూరు (హరనాథపురం) : కాసేపు ఎండ.. ఆ తర్వాత వాన నెల్లూరు నగరంలో శనివారం నాటి పరిస్థితి ఇది. అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లాలో సగటు వర్షపాతం 11.1 మిమీగా నమోదైంది. అత్యధికంగా గుడ్లూరులో 32.8 మి.మీ, అత్యల్పంగా టీపీ గూడూరులో ఒక మి.మీ వర్షం కురిసింది. ఆదివారం కూడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



అబ్బా.. ఏం చలి!

- వణికిస్తున్న శీతల వాతావరణం
- ఉదయం 9 గంటల వరకు ఇదే పరిస్థితి
- వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం
- దినసరి కూలీలు, చిరు వ్యాపారులకు తప్పని పాట్లు
- పెరిగిన హీటర్ల వాడకం
- జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యనిపుణులు

8

అటు వాన.. ఇటు చలి... జిల్లావాసులను వణికించేస్తున్నాయి. ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో వారం రోజులకుపైగా వర్షం కురవగా, దీని నుంచి తేరుకోకమునుపే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. ఇది చాలదన్నట్టు చలి చంపేస్తోంది. తెల్లవారుజామున మంచు, ఉదయం 9 గంటలకు కూడా చలి తీవ్రత తగ్గకపోవడంతో వృద్ధులు, చిన్నారులు అల్లాడిపోతున్నారు. ఇక సాయంత్రం 6 గంటల నుంచే చలి మొదలవుతోంది. దీంతో చిరువ్యాపారులు, కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి నుంచి బయటపడేందుకు గ్రామీణ ప్రాంతాలలో చలిమంటలు వేసుకుంటున్నారు. చలిగాలుల ప్రభావంతో ప్రజలు ఆస్తమా, నెమ్ము, జలుబు, దగ్గు, శ్వాసకోశ వ్యాధులతోపాటు జ్వరాలబారిన పడుతున్నారు. చలి ముగిసే వరకు ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

జిల్లా పరిషత్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- నూతన సీఈవో శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు (జడ్పీ), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సీఈవో శ్రీధర్‌రెడ్డి తెలిపారు. డీపీవోగా ఉన్న ఆయన్ను జడ్పీ సీఈవోగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో శనివారం ఆయన జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మను శ్రీధర్‌రెడ్డి కలిశారు.

దంతాలు లేవా?
ఇంప్లాంట్స్‌తో దృఢమైన పళ్ళు మీ సొంతం చేసుకోండి
డా. కవిత రెడ్డి గారు
ఉచిత దంత చికిత్సలు: EHS (ఎంప్లాయిస్ హెల్త్) కార్డు, CGHS & ఆరోగ్య భద్రత ద్వారా
EMI సౌకర్యం కలదు
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt. Ltd.
Andhra Pradesh | Telangana | Karnataka | Kuwait
RTC బస్టాండ్ దగ్గర, రమేష్ రెడ్డి నగర్, నెల్లూరు. సెల్: 92464 34447

రేపు లంకా దినకర్ రాక

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఈ నెల 24వ తేదీన సాయంత్రం 6 గంటలకు జిల్లాకు వస్తున్నారని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. మరుసటి రోజు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకుకేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తారని పేర్కొన్నారు. అనంతరం చెన్నైకి బయలుదేరి వెళతారని తెలిపారు.

వ్యాపార భాగస్వాములు కావాలి
నెల్లూరు, తిరుపతి జిల్లాలలో తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము.
మంచి అవకాశం కొల్పోకండి
RSJ Inspection Service Ltd.
: Contact :
+91 85959 24917
+91 88006 29648

హార్థిక స్వాగతం
KIMS HOSPITALS™
ప్రముఖ ఊపిరితిత్తుల వైద్యనిపుణులు
డా॥ M. అవినాష్ రావు, MBBS., DNB. FIP.,
ఇప్పుడు... మన నెల్లూరు కిమ్స్ హాస్పిటల్‌లో ఫుల్ టైం కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. వారిని హృదయపూర్వకముగా అభినందిస్తూ... స్వాగతం పలుకుతుంది. - కిమ్స్ యాజమాన్యం
Dr. M. AVINASH RAO
MBBS., DNB. FIP.,
Consultant clinical and Interventional Pulmonologist
ప్రత్యేకతలు
శ్వాసకోశ సంబంధిత సేవలు: • అలెర్జీ & శ్వాస సంబంధిత సమస్యలు • దీర్ఘకాలిక దగ్గు / ఆయాసం • ఆస్తమా, పిల్లికూతలు • పొగ త్రాగడం వల్ల వచ్చే శ్వాస సమస్యలు • ఊపిరితిత్తుల క్యాన్సర్ • దగ్గులో రక్తం పడుట
ప్రత్యేక సేవలు: • బ్రాంకో స్కోపీ • EBUS • Thoracoscopy • బయాప్సీ (Biopsy) • వెంటిలేటర్ CPAP / BIPAP మేనేజ్‌మెంట్
శ్వాస పరీక్షలు: • PFT • IOS • Sleep Study • CXR • 6 MWT • CT Scan
దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 0861-2315835,36,37,38 2312777, సెల్ : 9666777335

మేయర్‌ను దించాల్సిందే!

- తెలుగుదేశం కార్పొరేటర్ల సమావేశం నేడు
- మంత్రి నారాయణ సారథ్యంలో భేటీ
- నెల్లూరు నగర, రూరల్ ముఖ్య నేతలకూ పిలుపు
- అవిశ్వాసానికి కార్పొరేటర్ల నుంచి సంతకాల సేకరణ
- రేపు కలెక్టర్‌ను కలిసి నోటీసు అందజేత



నెల్లూరు (సిటీ), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు మేయర్ పోట్లూరి స్రవంతికి (వైసీపీ) పదవీగండం ఏర్పడనుంది. శనివారం నాటికి మేయర్ పదవీ బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తవడంతో ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు న్యాయపరమైన చిక్కులు తొలిగాయి. దీంతో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలో కార్పొరేటర్లు, రెండు నియోజకవర్గాల (నెల్లూరు సిటీ, రూరల్) ముఖ్య నేతలు ఆదివారం సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ల నుంచి అవిశ్వాసానికి సంతకాలు సేకరించి సోమవారం కలెక్టర్, ఎన్నికల అధికారి అయిన హిమాన్షు శుక్లాకు అందచేయాలని టీడీపీ నాయకత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే శనివారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన రెండు నియోజకవర్గాల ముఖ్యనేతలు అంతర్గతంగా సమావేశమైనట్లు సమాచారం. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఉత్కంఠను రేపుతున్న మేయర్ పై అవిశ్వాస తీర్మానం సోమవారంతో తెరపడనున్నది. కాగ ఆ తదుపరి మేయర్ ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. అటు వైసీపీ, ఇటు టీడీపీ బలబలాలను పరిశీలిస్తే 28 ఓట్లు అధికార పార్టీ వైపే (టీడీపీ) ఉన్నాయి.

- **టీడీపీ బలం 43...**

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో 54 కార్పొరేటర్లు ఉండగా, డిప్యూటీ మేయర్ ఖలీల్ (43వ డివిజన్) రాజీనామాతో ఖాళీ అయింది. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో 28 కార్పొరేట్ స్థానాలుండగా ఒకటి (ఖలీల్ రాజీనామా) మినహాయిస్తే 27 స్థానాల్లో 20 స్థానాలు టీడీపీ వైపే ఉండగా ఏడుగురు కార్పొరేటర్లు మాత్రమే వైసీపీలో ఉన్నారు. ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీలతో కలిసి 9 ఓట్లు సిటీ నియోజకవర్గంలో వైసీపీకి ఉన్నాయి. ఇక నెల్లూరురూరల్ నియోజవర్గ పరిధిలో 26 స్థానాలు ఉండగా అందులో 20 స్థానాల్లో టీడీపీ కార్పొరేటర్లు ఉన్నారు. దాసరి రాజేష్ తటస్థంగా ఉండగా 5 స్థానాల్లో వైసీపీ కార్పొరేటర్లు కొనసాగుతున్నారు. మొత్తంగా అధికార టీడీపీకి 40 మంది కార్పొరేటర్లు ఉండగా, మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఓట్లు కలుపుకుంటే 43 ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. ఇక వైసీపీకి రెండు నియోజకవర్గాల్లో 15 ఓట్లు ఉండగా ఆ పార్టీకి చెందిన ఒకరు తటస్థంగా ఉన్నారు.



సురక్షితంగా ఒడ్డుకు చేరిన పశువుల కాపర్లు

పెన్నాలో చిక్కుకున్న పశువుల కాపర్లు

- శ్రమించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన పోలీసులు

ఆత్మకూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : అప్పారావుపాళెం వద్ద పెన్నానదిలో శనివారం సాయంత్రం చిక్కుకున్న ఆరుగురు పశువుల కాపర్లను పోలీసులు శ్రమించి, ఒడ్డుకు చేర్చారు. ఉదయం పశువుల కాపర్లు పశువులను మేపుకునేందుకు పెన్నా నది పరసర ప్రాంతాలకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా ఒక్కసారిగా నీటి ప్రవాహం ఎక్కువవడంతో నది మధ్యలో చిక్కుకున్నారు. వీరిలో వెంకటరమణయ్య, శ్రీనివాసులు, కాలేషా, కవిత, చెన్నయ్య, పెంచలమ్మ ఉన్నారు. ఐదుగురు మాత్రం నది సమీపంలో ఉన్న కరెంట్ టవర్ వద్ద సురక్షతంగా ఉన్నారు. చెన్నయ్య నది దాటేందుకు ప్రయత్నించి ప్రవాహం ఉధృతి కారణంగా ఇసుక తెన్నులపై జమ్మునాచును పట్టుకుని ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక దళ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలాని చేరుకుని వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. చీకటిగా ఉండడం, నదిలో ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వారిని రక్షించేందుకు సకాల విధాలా ప్రయత్నించారు. సంగం మండలం తరుణవాయికి చెందిన గజ ఈతగాళ్లను సీఐ గంగాధర్ రప్పించి వారి ద్వారా ఆ ఆరుగురిని ఒడ్డుకు సురక్షితంగా చేర్చారు.

'నవోదయ'లో ఎస్పీ విచారణ

మర్రిపాడు నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఎస్పీ అజిత వేజెండ్ల శనివారం రాత్రి సందర్శించారు. ఇటీవల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి ప్రణీత ఆత్మహత్య చేసుకొన్న విషయం తెలిసిందే. విచారణలో భాగంగా ఎస్పీ విద్యాలయాన్ని పరిశీలించారు. ప్రణీత మృతికి గల కారణాలను సిబ్బంది, సహచర విద్యార్థులను వేర్వేరుగా విచారించారు. ఆమె వెంట ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, సంగం సీఐ వేమారెడ్డి, మర్రిపాడు, దుత్తలూరు ఎస్ఐలు ఉన్నారు.

త్వరలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు

- అమృత్ 2.0తో ప్రతీ ఇంటికి కుళాయి
- రూ. 50 కోట్లతో డ్రెయిన్ల ఆధునికీకరణ
- పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



నుడా సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పక్కన ఎమ్మెల్యే సోమిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి తదితరులు

నెల్లూరు (సిటీ), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు త్వరలో టిడ్కో ఇళ్లను అందచేస్తామని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో నుడా, ఎన్ఎంసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సొంత ఇంటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో గత టీడీపీ ప్రభుత్వంలో టిడ్కో గృహ సముదాయాలను తీసుకువచ్చిందన్నారు. ముప్పాతిక శాఖ పూర్తయిన వాటిని వైసీపీ ప్రభుత్వం కక్షకట్టి నిలిపివేసిందని దుయ్యపట్టారు. వాటన్నిటిని తాజాగా పూర్తి చేసి అందచేస్తామన్నారు. అమృత 2.0 పథకం ద్వారా నెల్లూరులో ప్రతీ ఇంటికి కుళాయి అందచేసి, సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయనున్నట్లు చెప్పారు.నెల్లూరు నగరాన్ని ముంపు నుంచి తప్పించేందుకు రూ. 50 కోట్లు ఖర్చు చేసి ప్రధాన డ్రైన్లను ఆధునీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

- **ఫ్లైవోవర్ నిర్మించండి : నుడా చైర్మన్**

నగరంలోని తూర్పు, పడమర ప్రాంతాలను కలుపుతూ రైల్వే ఫ్లైవోవర్‌ను నిర్మించాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మంత్రిని కోరారు. టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ చింతారెడ్డిపాళెం వద్ద రైల్వే అండర్‌పాస్‌తో పాటు ఇరువైపుల సర్వీసురోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపడితే నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, కమిషనర్ నందన్, కావలి, కందుకూరు కమిషనర్లు పాల్గొన్నారు.

కేజీబీవీలో తాత్కాలిక నియామకాలు

నెల్లూరు (విద్య), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వాలేటివారిపాళెం టైప్-4 కేజీబీవీ (ఆదర్శ పాఠశాల)లో 2025-26 విద్యా సంవత్సరానికి తాత్కాలికంగా గెస్ట్ ఫ్యాకల్టీ, డైలీవేజ్ పద్ధతిలో నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీకి నెలకు రూ.10వేలు, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్, చౌకీదార్‌లకు రోజుకు రూ.250లు చొప్పున చెల్లిస్తామన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు సంబంధిత ఎంఈఓ కార్యాలయం నుంచి దరఖాస్తు తీసుకుని, 25వ తేదీలోపు సమర్పించాలని పేర్కొన్నారు.

కీచక ఉపాధ్యాయుడి అరెస్ట్

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తూర్పుబోయమడగల ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ కీచక ఉపాధ్యయుడిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు లోకసాని వెంగయ్యను గ్రామస్థులు తల్లిదండ్రులు జూలై 1న దేహశుద్ధి చేసి, ఆయన కారు అద్దాలను ధ్వంసం చేసిన విషయం విదితమే. అప్పట్లో ప్రహరీ దూకి పరారైన ఉపాధ్యాయుడిపై చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి ఎస్ఐ రఘునాథ్ వెంగయ్య కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. హైదరాబాదులో ఉన్నాడన్న పక్కా సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని ఆయన్ను అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం ఉదయగిరికి తీసుకొచ్చి స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపరిచారు.

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ శాఖ, హైదరాబాద్
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బాజార్, కోఠి, హైదరాబాద్-500001.
ఇ-మెయిల్: ubin0812048@unionbankofindia.bank.in,
టెల్ నం.7541812101, 9989764785

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం ప్రకటన.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్‌చేయబడినట్టి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) & హామీదారు (ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావలసిన దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుటకు, దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమి ఉంటే అదే" మరియు "ఏది అక్కడ ఉందో అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెరుగుదల దిగువ తెలియజేయబడినవి:

వేలం తేది & సమయం: 11.12.2025, శుక్రవారం మ.12.00 గం. నుండి సా.05.00 గం. వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో విస్తరణలతో)

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: ఎం. సుబ్రమణ్యం, తండ్రి ఎం. అంకయ్య, చిరునామా: 23/812, రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, వాటర్‌ట్యాంక్ దగ్గర, ఫతేఖాన్‌పేట, నెల్లూరు, దర్గామిట్ట, అంధ్రప్రదేశ్ - 524003 మరియు ఫ్లాట్ నం. 801, డిఎస్ఆర్ ఫార్చ్యూన్ ప్రైమ్, బ్లాక్-ఎ, మాదాపూర్, హైదరాబాద్-81, ఎం.కాంతమ్మ భర్త ఎం.అంకయ్య, చిరునామా: 23/812, రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, వాటర్‌ట్యాంక్ దగ్గర, ఫతేఖాన్‌పేట, నెల్లూరు, దర్గామిట్ట, అంధ్రప్రదేశ్ - 524003, ఎం. రేవంత్ తండ్రి ఎం. సుబ్రమణ్యం, చిరునామా: 23/812, రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, వాటర్‌ట్యాంక్ దగ్గర, ఫతేఖాన్‌పేట, నెల్లూరు, దర్గామిట్ట, అంధ్రప్రదేశ్-524003 మరియు డి. నం. 7-1-215/బి, ధరంకరమ్ రోడ్, బల్కంపేట, అమీర్‌పేట్, హైదరాబాద్-16, ఎం.లలిత, భర్త ఎం. సుబ్రమణ్యం, చిరునామా: 23/812, రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, వాటర్‌ట్యాంక్ దగ్గర, ఫతేఖాన్‌పేట, నెల్లూరు, దర్గామిట్ట, అంధ్రప్రదేశ్ - 524003, సంగం నాగరాజ తండ్రి సంగం సుబ్బారాయుడు, చిరునామా: 23/359, తాంబరంవారి వీధి, ఫతేఖాన్‌పేట, నెల్లూరు, అంధ్రప్రదేశ్ - 524004, ఎస్.రేఖ, భర్త సంగం నాగరాజు, చిరునామా: 23/359, తాంబరంవారి వీధి, ఫతేఖాన్‌పేట, నెల్లూరు, అంధ్రప్రదేశ్ - 524004 మరియు ఫ్లాట్ నం. 302, 3వ అంతస్తు, జాస్మిన్ బ్లాక్, నెక్టార్ గార్డెన్, మాదాపూర్, హైదరాబాద్ - 500082, [illegible]

విక్రయించాల్సిన స్థిరాస్తుల వివరణ:

1–9 [illegible]

10 మున్నూరు రేవంత్ తండ్రి ఎం. సుబ్రమణ్యం పేరున గల ఎ.1.10 సెంట్ల విస్తీర్ణానికి నెల్లూరు, వెంకటాచలం మండలం, వీరన్న కసుపూర్ బిట్-II, సర్వే నం. 573/బి2లో వ్యవసాయేతర భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: కాలువ, దక్షిణం: ఉప్పు పుట్టయ్య భూమి, పశ్చిమం: వాగు, ఉత్తరం: డొంక. సేల్ డీడ్: 3013/2014, తేది: 09.10.2014, బుజ బుజ నెల్లూరు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ వద్ద నమోదు చేయబడినది.

11 మొత్తం ఎ. 2.19 సెంట్లు లేదా 0.886 హెక్టార్ల భూమిలో ఎ. 1.08 సెంట్ల విస్తీర్ణ సర్వే నం. 953-బిలో మరియు ఎ. 1.11 సెంట్ల భూమి విస్తీర్ణం గల సర్వే నం.లు 953-ఎ1-ఎ3 దాని ప్రస్తుత రెవెన్యూ రికార్డుల ప్రకారం (డాక్యుమెంట్ మరియు పాస్‌బుక్‌ల ప్రకారం సర్వే నం.లు 953-ఎ1, 953-ఎ3, 953-బి2 & 953-బి3) వీరన్న కసుపూరు బిట్-I గ్రామ-కసుపూరు బిట్-I గ్రామ పంచాయతీ ఏరియా - వెంకటాచలం మండలం - బుజ బుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ - గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా - శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వ్యవసాయేతర భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఒలిపి వెంకటయ్య భూమి, దక్షిణం: పొట్లూరి లక్ష్మమ్మ భూమి, పశ్చిమం: ఉప్పు పైదయ్య భూమి, ఉత్తరం: శకుంతలమ్మ భూమి.
సేల్ డీడ్: 562/2016, తేది: 21.04.2016, బుజ బుజ నెల్లూరు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ వద్ద నమోదు చేయబడినది.

రిజర్వు ధర: రూ. 4,68,00,000/-; బయానా: రిజర్వు ధరలో 10%; బిడ్ గుణాంకం: రూ. 46,80,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏవేని తాకట్టు రుణభారాల వివరాలు: లేవు
కోర్టులు/ట్రిబ్యునల్స్ వగైరాలలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏదైనా అస్తిపై అపరిష్కృతంగా ఉన్న స్టే/స్టేటస్ కో/ లిటిగేషన్ వివరాలు: లేవు
బయానా దాఖలుకు చివరి తేది: వేలం ముగింపు సమయం కంటే ముందుగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని లింక్ చేయవలెను/ మ్యాప్ చేయవలెను
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నిబంధనల కొరకు దిగువ తెలిపిన సైట్స్‌ను దర్శించండి:
ఆన్‌లైన్ ఇ-వేలం 10 నిమిషాల అపరిమిత విస్తరణతో ఆ తేదీన మరియు సమయంలో వెబ్‌పోర్టల్/వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు https://baanknet.com ద్వారా (బయ్యర్ రిజిస్ట్రేషన్- వెబ్‌సైట్‌లో హోమ్ పేజీలో ఏర్పాటు చేయబడిన లింక్) ద్వారా వారి మొబైల్ నంబర్ మరియు చెల్లుబాటులో ఉన్న ఇమెయిల్ ఐడిని ఉపయోగిస్తూ నమోదు చేసుకొనవలసి ఉంటుంది. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు తదుపరి కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు వెబ్‌సైట్‌లోని హోమ్ పేజీలో ఏర్పాటు చేయబడిన బయ్యర్ మాన్యువల్ ప్రొవైడర్ ద్వారా మార్గదర్శకత్వం చేయబడతారు. • మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ ఐడి ఉపయోగిస్తూ https://baanknet.com పై నమోదు చేసుకొనవలెను. • రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు నిబంధనల కొరకు https://baanknet.com హోమ్ పేజీలో ఏర్పాటు చేయబడిన బయ్యర్ మాన్యువల్ లింక్‌ను దర్శించగలరు. • వేలం సంబంధిత సమాచారం కొరకు ubin0812048@unionbankofindia.bank కు ఇ-మెయిల్ చేయగలరు లేదా అధీకృత అధికారి నం: 7541812101, సీనియర్ మేనేజర్: 9989764785లో సంప్రదించండి. • బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు మరియు వారి బిడ్లు దాఖలు చేయుటకు ముందు వేలం అమ్మకం నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspxను దర్శించవలసిందిగా కోరబడుతున్నారు. గెలుపొందిన బిడ్డరుకు తెలియజేయబడుతుంది.

వేలం తేది & సమయం: 11.12.2025, శుక్రవారం మ. 12.00 గం. నుండి సా. 05.00 గం. వరకు (అపరిమిత 10 నిమిషాల ఆటో విస్తరణతో)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 20.11.2025.
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, SAM శాఖ, హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	124
స్కిన్ చికెన్	224
స్కిన్‌లెస్	250

కోడిగుడ్ల ధర (100): 660

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర రూ.11,881

వెండి కిలో ధర రూ. 1,58,400

వెండి ఒక గ్రాము రూ.163.40

ప్రైవేట్ బస్సు ఢీకొని మోటారు సైక్లిస్టుకు తీవ్ర గాయాలు

వలేటివారిపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేట్ బస్సు ఢీకొని మోటారు సైక్లిస్టుకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రోళ్లపాడు జాతీయ రహదారిపై శనివారం జరిగింది. మండలంలోని జమీన్‌ఉప్పలపాడు గ్రామానికి చెందిన సోమినేని సంహాద్రి మోటారుబైకుపై రోళ్లపాడు నుండి జమీన్‌ఉప్పలపాడు వెళ్తుండగా కందుకూరు నుండి వలేటివారిపాలెం వెళ్తున్న ప్రవేట్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో సింహాద్రికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని వలేటివారిపాలెం 108 వాహనంలో కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేస్తున్నారు.

అయ్యప్పకు విశేష పూజలు

కావలి (టౌన్) నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక కలుగోళమమ్మపేటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఆ వార్డు మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి ఆధ్వర్యంలో అయ్యప్పకు విశేష పూజలు నిర్వహించారు. మాలధారులకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు దుగ్గిశెట్టి నవీన్, మాధవి, భవనాసి కృష్ణస్వామి, పొన్నూరు వెంకటస్వామి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు బద్దిపూడికి ఎంపీ వేమిరెడ్డి రాక

ఉలవపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బద్దిపూడి గ్రామం మాజీ సర్పంచి కూనం అనిల్‌రెడ్డి, కూనం వెంకట సుబ్బారెడ్డిల వర్ధంతిలో నెల్లూరు ఎంపీ మిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పాల్గొననున్నట్లు టీడీపీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం రాఘవరెడ్డి నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

వర్షాలు తగ్గిన వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు



పైప్‌లైన్ లీకేజీలను పరిశీలిస్తున్న డీఈ లీలాప్రకాశ్

బిట్రగుంట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వర్షాలు తగ్గిన వెంటనే పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాశ్ తెలిపారు. శనివారం బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం ఇందిరా కాలనీలో పైప్‌లైన్ లీకేజ్ వల్ల అంతర్గత రోడ్లు బురదమయమయ్యాయి. జైభీం అంబేడ్కర్ సేవాదళ్ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. డీఈ మాట్లాడుతూ ఇందిరాకాలనీ వద్ద రెండు చోట్ల లీకేజ్‌లు గుర్తించామని, వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. స్థానిక జేఈ శ్రీనివాసులు, అల్లూరు జేఈ పురుషోత్తం, గుత్తేదారుడు మల్లికార్జున సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయం వద్ద హైటెన్షన్

- గదుల నిర్మాణాన్ని అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే దివి శివరాం
- భారీగా పోలీసుల మోహరింపు
- సాయంత్రానికి ఆందోళన విరమణ



పోలీసు అధికారులతో వాగ్వాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

కందుకూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కందుకూరు గ్రామదేవత అంకమ్మ ఆలయం వద్ద శనివారం హైటెన్షన్ నెలకొంది. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ గదుల వల్ల ఆలయం కనిపించకుండా పోయి ప్రాశస్త్యం దెబ్బతింటుందని, తిరుణాళ్ల, ఇతర కార్యక్రమాల సమయంలో వేలాదిగా వచ్చే భక్తులకు కూడా తీవ్ర అసౌకర్యం నెలకొంటుందని అంటూ షాపుల నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, పలువురు ఆచారస్తులు అడ్డగించటంతో సాయంత్రం వరకు ఉద్రిక్తత కొనసాగింది. అంకమ్మ ఆలయ ప్రాంగణంలో షాపుల నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ పలువురు కోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేయగా తానికొండ వెంకటేశ్వర్లు పిటీషన్‌పై అంకమ్మ ఆలయానికి సంబంధించిన 1.52 ఎకరాలలో ఎలాంటి నిర్మాణాలు చేయరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అయితే ప్రస్తుతం నిర్మిస్తున్న షాపులు ఆ 1.52 ఎకరాల్లోనే ఉన్నందున తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శివరాం శనివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకుని పనులను అడ్డగించారు. కందుకూరు సీఐ అన్వర్‌బాషా, గుడ్లూరు సీఐ మంగారావుల నేతృత్వంలో నలుగురు ఎస్‌ఐలు, భారీగా కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్ల ఆలయం వద్ద మొహరించటంతో శివరాంను అరెస్టు చేస్తారని అంతా భావించారు. ఒక దశలో ఆయనను కదలకుండా చేసి పనులు చేయించాలని పోలీసులు ప్రయత్నం చేయటంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా శివరాం 'కావాలంటే నన్ను అరెస్టు చేసి పనులు చేసుకోండి.. కానీ అడ్డగిస్తే ఊరుకోను' అని హెచ్చరించటంతో పనులు నిలిపివేశారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం సర్వేచేసి షాపుల నిర్మాణం జరుగుతున్న స్థలం 1.52 ఎకరాల్లో లేదని నిరూపిస్తే నాకు అభ్యంతరం లేదని, ఆ స్థలంలోనే నిర్మాణం జరుగుతున్నదని శివరాం వాదించారు. దీంతో రెండురోజుల్లోగా సర్వే చేయిస్తామని, ఆతర్వాతే పనులు చేయిస్తామని ఈఓ కార్తీక్ హామీ ఇవ్వటంతో శివరాం, ఇతర ఆచారస్తులు అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా, శనివారం రాత్రి పోలీసు బందోబస్తుతో లైట్లు పెట్టి నిర్మాణ పనులు చేశారు.

అతివేగం వల్లే రోడ్డు ప్రమాదాలు : ఆర్టీవో

కందుకూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అతివేగం వల్లే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఆర్టీవో టీవీఎన్ లక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో శనివారం రహదారి భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు ప్రతిఒక్కరూ తప్పకుండా పాటిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. యువత డ్రైవింగ్ లైసెన్సు పొంది వాహనాలు నడపాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను గుర్తుచేసుకుని వాహనాలు నడిపితే ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చునన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఫ్యామిలీ ఫోటో కనిపించేలా పెట్టుకుంటే మితిమీరిన వేగంతో వాహనాలు నడపకుండా ఉంటారని, ప్రతిఒక్కరూ అది పాటించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐ జె. అనిల్‌కుమార్, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జావెలిన్‌త్రో పోటీలకు లింగసముద్రం విద్యార్థి



విద్యార్థి హైకిన్‌తో హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు

లింగసముద్రం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీఆర్ కోట జడ్పీ హైస్కూల్ విద్యార్థి చెరుకూరు హైకిన్ రాష్ట్రస్థాయి జావెలిన్‌త్రో పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 21న ఒంగోలులోని నవోదయ స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ అండర్-17 విభాగంలో జావెలిన్‌త్రోలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్ ఇందిర, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థి హైకిన్‌ను, పీడీ షేక్ సుల్తాన్‌బాషాను అభినందించారు.

గ్రాడ్యుయేషన్ డేకి ఎమ్మెల్యే దగుమాటికి ఆహ్వానం



ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

కావలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 3న పట్టణంలోని శ్రీలక్ష్మి ఫిజియోథెరపీ కళాశాలలో జరిగే గ్రాడ్యుయేషన్ డేకి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే దగుమాటి క్రిష్టారెడ్డిని కళాశాల యాజమాన్యం ఆహ్వానించింది. శనివారం ముసునూరులోని ఎమ్మెల్యే నివాసంలో కరస్పాండెంట్ డాక్టర్ మాధవరెడ్డి, సిబ్బంది ఎమ్మెల్యేని కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేయాలని ఇవ్వాలని మాధవ రెడ్డి ఎమ్మెల్యేని కోరారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు

కావలి (టౌన్) నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా శనివారం ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగేశ్వరావు, అయూబ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి పాల్గొని ఎన్ఎస్ఎస్ వలంటర్లచే యోగాసనాలు వేయించారు.దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రమణారెడ్డి, సీహెచ్ సుబ్బరాయుడు, విశ్రాంత అధ్యాపకుడు మన్నేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రసన్న వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బిట్రగుంట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంపై వెలసిన ప్రసన్న వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. అర్చకులు సత్యనారాయణచార్యులు బృందంచే స్వామిఅమ్మవార్లకు అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

ఫిబ్రవరి 26 నుంచి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు

ఈ సందర్భంగా ఆలయ ఈవో రాధాకృష్ణ మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి 26 నుంచి గిరిప్రదక్షిణ, అంకురార్పణతో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. దుకాణాల ఏర్పాటుకు డిసెంబరు 1న ఉదయం 11 గంటలకు వేలంపాట జరుగుతుందని ఈవో రాధాకృష్ణ తెలిపారు.

నామినేటెడ్ పదవుల్లో ముస్లింలకు సముచిత స్థానం



ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరిస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

కందుకూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, నామినేటెడ్ పదవుల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలుగా రూ. 90కోట్లు విడుదలచేసిన సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లింలు, మతపెద్దలు శనివారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఏ ముస్లిం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధికోసం సిఫార్సు చేస్తున్నానని తెలిపారు. పట్టణంలోని కోటకట్ట వీధిలో రూ. 25 లక్షలతో త్వరలో కబరస్థాన్ అభివృద్ధికి పనులు ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ అహ్మద్‌బాషా, షేక్ రూబీ, మున్నా, సలాం, ఫిరోజ్, ఫజుల్, నశీర్, ఖాదర్‌బాషా, జియావుద్దీన్, మూస, అస్మతుల్లా, సలీం, గౌస్‌బాషా, ముస్తాక్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కరేడు విద్యార్థి ఎంపిక



ఉలవపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కరేడు జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి అప్పడి దిలీప్ ఎంపికైనట్లు హెచ్‌ఎం పీ శ్రీనివాసులు తెలిపారు. ఒంగోలు నవోదయ స్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్స్ అండర్-17లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో ఎంపికయ్యాడు. ఈనెల 24, 25 తేదీల్లో వినుకొండ లయోలా కాలేజిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యయుడు పిగిలి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం దిలీప్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

మాలకొండ ఆదాయం రూ. 11,67,843

వలేటివారిపాలెం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుండి రూ. 11,67,843 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్‌ల ద్వారా రూ. 6,580, కుంకుమార్చన ద్వారా రూ. 18200, వివాహముల ద్వారా రూ. 5 వేలు, తలనీలాలు ద్వారా రూ. 28975, వాహనపూజలు ద్వారా రూ. 2,160, ప్రత్యేకదర్శనం ద్వారా రూ. 2,40,200, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 1000, రూములఅద్దెల ద్వారా రూ. 35,910, కవర్లు ద్వారా రూ. 10,500, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 2,54,025, అన్నదానం ద్వారా రూ. 5,65,023, ఆదాయం లభించినట్లు ఆలయ డీసీ చంద్రశేఖర్ తెలియజేశారు.

పాఠశాల తనిఖీ

కావలి, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామమూర్తిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఉదయం మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, హ్యాండ్‌బుక్‌లు, డైరీలను పరిశీలించారు. ఉపాధ్యా యులకు వాటి నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. పాఠశాల ఆవరణలో మొక్కలను పెంచుతున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు.

బహిరంగ ప్రకటన

... M/s. Shriram Finance Ltd, Nellore-1 ... "Sridhar Gardens" ...

SCHEDULE

...

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

PUBLIC NOTICE

On instructions from my client M/s Shriram Finance Ltd., Badvel Branch, rep. by its Manager, the public si nodified as follows :

One **Manchala Vishnuvardhan Babu** S/o Thirupalu, Gangulavari Cheruvupalli, Udayagir Mandal, SPSR District has applied for loan to our firm and after going through documents of her right over the below mentioned property, my client-firm decided to grant loan to her. If anybody has got any righ/possession and title over the property or if any litigation is pending in any Court of Law, it shall be brought to the notice of my client, with documentary proof, within 5 days from the date of this notice, failing which my client will disburse the loan amount. Any objections received after 5 days they will not be taken into account.

Particulars of Property : SPSR Nellore District, Udayagiri Sub-District, Maripadu Mandal, Maripadu Grama Panchayat, Allampadu Village, Korumetta, Sy.No. 455, 213.33 Sq. yards or 179.19 Sq. Yards demarked as Plot No. 30

Boundaries : East - Plot No.37, South - PLOT NO.31, West - 25 Feet Road, North - Plot No. 28,29, Measurements of site : East-West - 64 ft, North - South : 30 ft. Totalling to 213.33 square yards or Ac. 0.04.40 cents

P.RAJESWARA RAO
ADVOCATE, BADVEL.

SUPER HIT నేడే చూడండి



రైస్ సినిమాస్ - నెల్లూర్ 2.50,6.30
లత సినిమాస్ - కావలి 11.40,7.00



మరియు మీ అభిమాన థియేటర్లలో


లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ యూటీఎఫ్ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ, యూటీఎఫ్ తదితర యూనియన్ల నాయకులు

ఆత్మకూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకులు కొండమూరి హజరత్తయ్య, యుటీఎఫ్ నాయకులు హెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను రద్దుచేసే వరకు కార్మిక వర్గం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, యుటీఈయు నాయకులు టి పెంచలరావు, కె ప్రసాద్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన చెందొద్దు : ఏవో



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో కళారాణి

కలువాయి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రబీ సీజన్‌లో వ్యవసాయశాఖ అంచనాల మేరకు మండలంలో 9వేల ఎకరాలకు 1500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికతో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి చల్లా కళారాణి తెలిపారు. శనివారం ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏవో మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులలో లేని పొలాల్లో సాగుచేసిన రైతులకు కూడా యూరియా అందిస్తామని తెలిపారు. 2025-26 సంవత్సరానికి ఉపాధి హామీ నిధులతో రూ.3కోట్లతో సిమెంటు రోడ్లు మంజూరైనట్లు, సంక్రాంతి నాటికి పూర్తిచేస్తామని పంచాయతీరాజ్ ఏఈ శివారెడ్డి తెలిపారు. చీపినాపి, కేశమనేనిపల్లి, ఉయ్యాలపల్లి, మాదన్నగారిపల్లెలో అసంపూర్తిగా ఉన్న హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తిచేసేందుకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. దీంతో పాటు నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో దాచూరు, బద్వేలి, కలువాయి, వెంకటరెడ్డిపల్లిలో ఒక్కొక్కటి రూ.35లక్షలతో నూతన హెల్త్‌క్లినిక్ భవనాలు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ బి అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో శైలజ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డుల ఈకేవైసీ పూర్తి చేయాలి

సంగం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని పంచాయతీల్లో శనివారం ఉపాధి హామి పథకంపై గ్రామసభలు నిర్వహించారు. అందులో భాగంగా వెంగారెడ్డిపాళెంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో జాబ్‌కార్డుల ఈకెవైసీ 90 శాతం పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన 10 శాతం పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా అర్హత ఉన్నవారు నూతన జాబ్‌కార్డు కోసం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉదయ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, గ్రామస్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మిగిలిన పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా యెలిశెట్టి కాశీరావు

సీతారామపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీతారామపురం మండల బీజేపీ అధ్యక్షుడిగా యెలిశెట్టి కాశీరావును నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడి నియమించారు. శనివారం నెల్లూరులోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ యశ్వంత్‌సింగ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షుడికి సన్మానం

ఉదయగిరి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి తాలుకా ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన షేక్ రియాజ్‌ను శనివారం ఉదయగిరిలో పలువురు ఉద్యోగులు, రాజకీయ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవుల రోశయ్యయాదవ్, క్షయవ్యాధి నియంత్రణ పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నిషియన్ నవాజ్, ఆరోగ్య కార్యకర్త ఎండీ మన్సూర్‌అలీ, బీజేపీ నాయకులు చల్లా సుబ్బరత్నం, మస్తాక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకూ నీరందిస్తాం

- సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వేలూరు కేశవాచౌదరి



కలువాయి చెరువు నుంచి దక్షిణ కాలువకు నీరు విడుదల చేస్తున్న ప్రాజెక్టు కమిటీ చైర్మన్

కలువాయి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సోమశిల దక్షిణ కాలువ కింద కలువాయి, చేజర్ల, పొదలకూరు, నెల్లూరు రూరల్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకూ సక్రమంగా నీరందించేందుకు తగిన ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వేలూరు కేశవాచౌదరి తెలిపారు. సోమశిల అధికారులు, నీటిసంఘాల ప్రతినిధులతో కలిసి శనివారం ఆయన కలువాయి చెరువు (బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) నుంచి దక్షిణ కాలువకు 250 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సాగునీటిని రైతులు వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రబీ సీజన్‌లో దక్షిణ కాలువ కింద సుమారు 50వేల ఎకరాలకు నీరందించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సోమశిల ఈఈ మహేష్, డీఈలు మస్తానయ్య, బాంద్ బాషా, సుధీర్‌కుమార్, దక్షిణ కాలువ కమిటీ వైస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు చల్లా రఘురామిరెడ్డి, గడ్డం కిషోర్ రెడ్డి, నాపా మాధవనాయుడు, రైతులు తది తరులు పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ



ఎ సాగరం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

అనంతసాగరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈసందర్భంగా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఈవో2 ప్రభాకర్ రెడ్డి, గ్రంథపాలకుడు నారాయణరావు, హెచ్‌ఎం విజయలక్ష్మీ, జేవీవీ నాయకులు వేము పెంచలయ్య పాల్గొన్నారు.

● ఏఎస్ పేట : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఒ శ్రీనివాసరాజు స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం రుక్మిణి, స్కూల్ లైబ్రేరియన్ ప్రసన్న, ఉపాధ్యాయుడు ప్రసాద్, నాణేల సేకరణ కర్త ఎండి వాయిజ్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

కలువాయి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కలువాయి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచు చల్లా ఇందిర జన్మదినం సందర్భంగా శనివారం రాజుపాళెంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. ఆమె భర్త మండల టీడీపీ కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, జామెంట్రీ బాక్స్‌లు, వాటర్ బాటిళ్లు, పెట్లు తదితర వస్తువులు పంపిణీ చేశారు.

పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఈవో

ఉదయగిరి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వంద రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలుచేసి పది విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని డిప్యూటీ డీఈవో జానకిరామ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని దాసరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతులవారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. వచ్చే ఏడాది మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి, ఈ పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఆయన తొలుత ఉదయగిరి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావే శాన్ని తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్, మొఘల్‌ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

వింజమూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలి మెడలో గొలుసును బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు లాక్కొని పరారైన సంఘటన మండలంలోని చాకలికొండ గ్రామంలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వృద్ధురాలు కాటంరెడ్డి చిన్నరవణమ్మ బంధువుల ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో గొలుసును లాక్కుని వింజమూరు వైపు పారిపోయారని, గొలుసు విలువ రూ.3లక్షలపైనే ఉంటుందని బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ వీరప్రతాప్ తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యుత్ లైన్‌మన్ మృతి

ఆత్మకూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విధి నిర్వహణలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదానికి గురై నెల్లూరులో చికిత్స పొందుతున్న నాగులపాడు గ్రామ లైన్‌మేన్ పాణ్యం విజయ్(53) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. శనివారం అతని మృతదేహాన్ని స్వగ్రామమైన అనంతసాగరం మండలం సంజీవనగర్‌కు తరలించారు. విజయ్ మృతి పట్ల విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, యుఈఈయు నాయకులు సంతాపం వ్యక్తంచేశారు.

చేజర్ల డిప్యూటీ తహసీల్దారుగా మస్తానయ్య

చేజర్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): చేజర్ల మండల డిప్యూటీ తహసీల్దారుగా ఆర్ మస్తానయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తానన్నారు.

వరశక్తి హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

కార్యాలయం మార్పుటకు సంబంధించిన పబ్లిక్ నోటీసు

వరశక్తి హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మా యొక్క కావలి బ్రాంచ్, డోర్ నెం.19-1 ఫస్ట్ ఫ్లోర్, శివాలయం ఏరియా, ముసునూరు, జీఎన్టీ రోడ్, కావలి-524101, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కార్యకలాపాలు నిర్వహించుచున్నది. ఈ యొక్క తేది: 20-02-2026 నుండి మా యొక్క ప్రస్తుత నెల్లూరు బ్రాంచ్‌లో క్రింది చిరునామాలో విలీనం చేయబడుతున్నది.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా

రేటవర్స్, 26-3-2555/1, 1వ అంతస్తు, మినిబైపాస్‌రోడ్, GVRR కాలేజ ఎదురుగా, సప్తగిరి కాలనీ, BV నగర్, నెల్లూరు. ఎ.పి-524004

స్థలం: కావలి
తేది: 23-11-2025

ఏరియా సేల్స్ మేనేజర్
8247447944
నెల్లూరు బ్రాంచ్

మేము నిరంతరం మీ ఆదరణను కోరుతున్నాము